ప్రజాశక్తి
గురువారం 5 సెప్టెంబరు 2024
5
శ్రీకాకుళం




78 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

శ్రీకాకుళం అర్బన్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో పలు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న 78 మంది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి ఎంపిక కమిటీ నేతృత్వాన విభాగాల వారీగా వీరిని గుర్తించినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుల కేటగిరీలో తొమ్మిది మంది, స్కూల్ అసిసెంట్ల కేటగిరీలో 32 మంది, ఎస్‌జిటి కేటగిరీలో 27 మంది, పిఇటి, పీడీ కేటగిరీలో ఎనిమిది మంది, కెజిబివి నుంచి ఇద్దరిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని వివరించారు. నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవ సభలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేతుల మీదుగా పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు.



ఆమదాలవలస : కలివరంలో వరద ఉధృతికి మట్టి కొట్టుకుపోవడంతో ప్రమాదస్థాయిలో ఆర్‌బికె

ఇచ్ఛాపురం : డొంకూరులో ముంపునకు గురైన పంట పొలాలు (ఫైల్)



మేలుకోకుంటే ముప్పే

- చిన్నపాటి వర్షాలకే పంట పొలాలు ముంపు
- గెడ్డలు, వాగుల ప్రవాహాలను తేలిగ్గా తీసుకుంటున్న పరిస్థితి
- గ్రామాలను చుట్టుముడుతున్న వరద నీరు
- తుపాన్లు, అల్పపీడన సమయాల్లో హడావుడి
- వరద నివారణ ముందస్తు చర్యలపై కొరవడిన కార్యాచరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, యంత్రాంగం

జిల్లాలో చిన్నపాటి వర్షాలకే ముంపు సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా పంట పొలాలను వరద నీరు ముంచెత్తుతున్న పరిస్థితి ఉంది. తుపాన్లు, అల్పపీడన సమయాల్లో అయితే ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటోంది. ప్రభుత్వం, అధికార యంత్రాంగం వంశధార, నాగావళి వరద ప్రవాహాలపైనే ప్రధానంగా దృష్టిసారిస్తున్నాయి. అయితే గెడ్డలు, వాగుల నుంచి వస్తున్న వరద ప్రవాహాలే ఎక్కువ నష్టం కలిగిస్తున్నాయి. మరోవైపు పంట కాలువల నిర్వహణ సరిగా లేకపోవడంతో వరద నీరు నేరుగా పొలాల్లోకి చేరుతోంది. తుపాన్లు, అల్పపీడన హెచ్చరికల సమయంలో హడావుడి చేస్తున్న ప్రభుత్వం, చెరువులు, పంట కాలువల నిర్వహణతో పాటు వాగులు, గెడ్డల నుంచి వస్తున్న వరద ప్రవాహాలను తేలిగ్గా తీసుకోవడంతో ప్రజల కష్టాలు పునరావృతమవుతూనే ఉన్నాయి.

తుపాన్లు, అల్పపీడనాల ప్రకటన వస్తే చాలు వంశధార, నాగావళి నదీ పరివాహక గ్రామాల ప్రజలకు టెన్షన్ మొదలవుతుంది. వంశధార, నాగావళి తీరం వెంబడి నిర్మాణం చేపట్టాల్సిన కరకట్టలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో నది ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలకు ముంపు భయం వెంటాడుతూనే ఉంది. వంశధార వరద ప్రవాహం 40 వేల క్యూసెక్కులకు పెరిగితే కొత్తూరు మండలం పెనుగోటివాడ, మాతల తదితర గ్రామాలను, పంట పొలాలను ముంచెత్తడం సర్వసాధారణమైంది. నాగావళిలోనూ అదే స్థాయిలో వరద నీరు ప్రవహిస్తే ఆమదాలవలస మండలం కలివరం, బెలమాం తదితర గ్రామాల్లో పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. గతంలో కలివరంలో నిర్మాణంలో ఉన్న రైతుభరోసా కేంద్రం వరద తాకిడికి ధ్వంసమైన విషయం తెలిసిందే. కొర్లకోట, కనుగులవలస, చీమలవలస, కొత్తవలస వంటి గ్రామాలకు నారాయణపురం కుడికాలువ ద్వారా వచ్చే కొత్త గెడ్డలో గుర్రపుడెక్క, వ్యర్థాలు పేరుకుపోవడంతో గెడ్డ గట్లకు గండ్లు పడుతూ పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి.

అధ్వానంగా పంట కాలువలు

బాహుదా నదిపై 11 ఓపెన్ హెడ్ ఛానల్ ఏర్పాటు చేసినా నిర్వహణ సరిగా లేక, మరమ్మతులు చేపట్టకపోవడంతో విపరీతంగా వరద తాకిడి ఉంటుంది. వరద నీరు పంట పొలాలను ముంచెత్తుతోంది. ఛానల్ మరమ్మతులకు ఎమ్మెల్యే అశోక్ గతంలో రూ.మూడు కోట్ల వరకు మంజూరు చేసినా పనులు జరగలేదు. తిత్లీ తుపాను వచ్చినప్పుడు పట్టణ ప్రాంత సమీపంలో బాహుదా నది ఎడమ గట్టుకు భారీగా గండి పడింది. పట్టణంలో కొంత ప్రాంతం, జాతీయ రహదారి జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఇప్పటికీ గండి పూడ్చే ప్రయత్నం చేయలేదు. పోలాకి మండలంలో వంశధార కాలువల దిగువ భాగంలో కాలవలు ఆక్రమించి చేపల చెరువులుగా మార్చేశారు. దీంతో కాలువల నుంచి నీటి ప్రవాహం వెళ్లే మార్గం లేక పొలాల్లోకి చేరుతోంది. పొందూరు మండలంలోని నారాయణపురం కుడి కాలువలో పూడిక, గుర్రపుడెక్క తొలగించకపోవడంతో ఏటా గోకర్ణపల్లి, తుంగపేట, గోరింట, మజ్జిలిపేట, దల్లవలస, తోలాపి, అచ్చిపోలవలస, కనిమెట్ట, కింతలి గ్రామాలకు చెందిన పొలాలు ముంపు బారిన పడుతున్నాయి.



పొందూరు : తోలాపి వద్ద నారాయణపురం కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క

అండర్ పాసేజ్‌ల్లోకి వరద నీరు చేరికతో అవస్థలు

వర్షాలు కురిసిన ప్రతి సందర్భంలోనూ పలాస మండలం కిష్టుపురం రైల్వే అండర్ పాసేజ్ మార్గం వరద నీటితో నిండిపోతోంది. పలాస మండలం కిష్టపురం రైల్వే అండర్ పాసేజ్‌కు సుమారు 800 మీటర్ల దూరంలో సవర గెడ్డ ఉంది. అండర్ పాసేజ్‌లో నిలిచిన నీటిని బయటకు మళ్లించేందుకు 800 మీటర్ల పొడవున కాలువ నిర్మాణం చేపట్టారు. వాస్తవానికి అండర్ పాసేజ్‌లో నిలిచిన నీరు సవరగెడ్డలో కలవాల్సి ఉండగా, గెడ్డకు ఎత్తులో కాలువ నిర్మాణం చేపట్టడం ద్వారా గెడ్డకు వచ్చిన వరద నీరు అండర్‌పాసేజ్‌లోకి వచ్చి చేరుతుంది. వరద నీరు వస్తే రాకపోకలు నిలిచిపోతున్నాయి. సుమారు 20 గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆమదాలవలస మండలంలోని ఆమదాలవలస, కనుగులవలసలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షానికే అండర్ పాసేజ్‌లోకి నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది.



పలాస : కిష్టుపురం రైల్వే అండర్‌పాసేజ్‌లో చేరిన వరద నీరు (ఫైల్)



మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఎరువులు బ్లాక్ చేస్తే లైసెన్స్ రద్దు

- సాగునీటి ప్రాజెక్టు పనుల్లో ఉదాసీనంగా వ్యవహరించొద్దు
- మంజూరు చేసిన ప్రతి ఇంటినీ అప్‌లోడ్ చేయాలి
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఎరువులను బ్లాక్ చేస్తే సంబంధిత డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. గత నెల 28న నిర్వహించిన జెడ్‌పి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యేలు, ఇతర సభ్యులు లేవనెత్తిన పలు అంశాలపై కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు స్పష్టమైన లిఖితపూర్వక సమాధానాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులపై సమావేశంలో వచ్చిన అంశాలపై వ్యవసాయశాఖ జెడి కె.శ్రీధర్ వివరించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 61,262 టన్నుల ఎరువులు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 65,007 టన్నులు సరఫరా చేశామన్నారు. భవిష్యత్ అవసరాలకు జిల్లా కేంద్రాల నుంచి మండల కేంద్రాలకు, గ్రామాలకు అవసరమైన ఎరువులను ముందస్తుగా నిల్వ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా, డివిజన్, మండల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, ఎక్కడైనా నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిఆర్ఆర్ వంశధార ప్రాజెక్టు, నీటిపారుదలశాఖల్లో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించాలని, ఉదాసీనంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పనులు పూర్తి చేసేందుకు ముందుకు రాకపోతే సంబంధిత కాంట్రాక్టర్లను తొలగించాలని హెచ్చరించారు. హిరమండలం వద్ద వంశధార ప్రాజెక్టు కోసం సేకరించిన భూమిలో ఉపాధి హామీ ద్వారా ఉద్యాన పంటల పెంపకానికి అనుమతించవద్దని చెప్పారు. ఆశావర్కర్లు జాబ్‌చార్టు ఆధారంగా పనిచేసేలా పర్యవేక్షించే బాధ్యత డిఎంహెచ్‌ఒదేనని స్పష్టం చేశారు. పలు నిబంధనల కారణంగా కరువు మండలాలుగా ప్రకటించే అవకాశం లేని మండలాలకు పంటల బీమాను వర్తింపజేయాలని ప్రభుత్వానికి నివేదించామని చెప్పారు.

ప్రతి ఇంటినీ అప్‌లోడ్ చేయాలి

ఇళ్ల బిల్లుల చెల్లింపులపై ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన అంశాలేమిటని గృహనిర్మాణ శాఖ పీడీ బి.నగేష్‌ను కలెక్టర్ అడిగారు. దీనిపై ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2015 నుంచి 2019 మధ్య కాలంలో నిర్మించిన ఇళ్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదని, జిల్లాలో రూ.54 కోట్ల మేర బకాయిలను చెల్లించాల్సి ఉందన్నారు. గతంలో మంజూరు చేసిన ప్రతి ఇంటి వివరాలనూ అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాశాఖపై లేవనెత్తిన అంశాలపై డిఇఒ ఎస్.తిరుమల చైతన్య మాట్లాడుతూ వంశధార నిర్వాసిత ప్రాంతమైన తులగాం ఉన్నత పాఠశాలను మూసివేసి, దాన్ని ఆమదాలవలసలోని గాజులకొల్లివలస ప్రాంతానికి తరలించారని చెప్పారు. పోస్టుల కుదింపుపై ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అడిగారని చెప్పారు. పోస్టులు ఎందుకు తగ్గించారని కలెక్టర్ ప్రశ్నించగా, ఉన్నత పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా అప్పటి ప్రభుత్వం మార్చిందని డిఇఒ బదులిచ్చారు. పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచి, స్థాయి పెంచేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.అప్పారావు, జెడ్‌పి సిఇఒ వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఒ మీనాక్షి, జిల్లా రిజిస్ట్రార్ కిల్లి మన్మథరావు, జలవనరులశాఖ ఎస్ఇ పొన్నాడ సుధాకరరావు, డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కేంద్రమంత్రి పర్యటన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గురువారం జిల్లాలో పర్యటిస్తారని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించే గురుపూజోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. అనంతరం 80 అడుగుల రోడ్డులోని తన నివాసానికి చేరుకుంటారని పేర్కొన్నారు.

ఏడాదిలోగా కిడ్నీ వ్యాధులపై పరిశోధన పూర్తి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - పలాస

ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులపై పరిశోధనలు చేసేందుకు కొలంబియా, యుఎస్ఎ నుంచి శాస్త్రవేత్తల బృందం వచ్చిందని, ఈ పరిశోధనలు ఏడాది లోగా పూర్తవుతాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. స్థానిక కిడ్నీ ఆస్పత్రిలో ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి వైద్యులు, అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కిడ్నీ వ్యాధులపై ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఉద్దానం ప్రాంతంలోని 80మంది రక్తనమూనాలు సేకరించామని, వీటిపై పరిశోధనలు చేస్తున్నారని చెప్పారు. దక్షిణాఫ్రికా, కొలంబియా, కెనడాలోనూ కిడ్నీ వ్యాధులు ఉన్నాయని, అక్కడ ఈ శాస్త్రవేత్తలు అధ్యయనం చేశారని తెలిపారు. ఉద్దానం ప్రజల రక్తనమూనాలు, నీరు, మట్టిని సేకరించి వాటిపై పరిశోధనలు చేసి కిడ్నీ వ్యాధి మూలాలను కనుక్కొంటారని చెప్పారు.



మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే శిరీష

ఏడు మండలాలలకు శుద్ధజలాలు అందించాలి : శిరీష

ఉద్దాన ప్రాంతంలోని ఏడు మండలాలకు శుద్ధజలాలు అందించడం ద్వారా ప్రాథమిక దశలోనే కిడ్నీ వ్యాధులను అరికట్టే అవకాశముందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఈ ఏడు మండలాలకు శుద్ధ జలాలు అందించాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాల్టీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు ద్వారా నీరందించాలని కోరారు.

కలెక్టర్ దృష్టికి కిడ్నీ ఆస్పత్రి సమస్యలు

కిడ్నీ ఆస్పత్రిలో ప్రతి ఫ్లోర్‌లో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ అల్లు పద్మజ కలెక్టర్‌ను కోరారు. ఆస్పత్రికి ప్రహరీ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆర్‌డిఒ భరత్ నాయక్, తహశీల్దార్ బి.సత్యం, ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు, వైద్యులు కూన మోహనబాబు, రామనరేష్, కె.కూర్మారావు, బాలాజీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, ఎల్.కామేశ్వరరావు, జి.సూర్యనారాయణ, జి.కృష్ణారావు, మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఇసుక ర్యాంపును పరిశీలిస్తున్న ఆర్‌డిఒ రంగయ్య

ఇసుక ర్యాంపులో జెసిబిలు, టిప్పర్లు సీజ్

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి - బూర్జ

మండలంలోని కాఖండ్యాం సమీపంలోని ఇసుక ర్యాంపు వద్ద మూడు జెసిబిలు, మూడు టిప్పర్లను అధికారులు బుధవారం సీజ్ చేశారు. 'యథేచ్ఛగా ఇసుక దందా' శీర్షికన 'ప్రజాశక్తి'లో ఈనెల నాలుగో తేదీన ప్రచురితమైన కథనంపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు ఇసుక ర్యాంపును ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య పరిశీలించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న జెసిబిలు, టిప్పర్లను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ర్యాంపులో ఇసుక అక్రమాలను గుర్తించినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు.

వరద బాధితులకు ఆహార కిట్లు

శ్రీకాకుళం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యాన రిలీఫ్ మెటీరియల్ వాహనాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవలకు ప్రతిరూపం ఇండియన్ రెడ్‌క్రాస్ అని అన్నారు. న్యూ సెంట్రల్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల ద్వారా అందించిన సేవలను గుర్తిస్తూ జూనియర్ రెడ్‌క్రాస్ సేవలను కొనియాడారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన సుమారు రూ.5.50 లక్షల విలువ గల 12 వేల లీటర్ల తాగునీరు, పది కార్టన్ల బిస్కెట్స్, వంద దోమతెరలు, 500 ఆహారపు కిట్లు, దుప్పట్లు, తువ్వాళ్లు తదితర సరుకులను పంపిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అండగా నిలిచిన పలు సొసైటీలు, ట్రస్టులు, వ్యక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, కోశాధికారి కె.దుర్గ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

సిపిఎం ఆధ్వర్యాన విరాళాల సేకరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వరదలతో విజయవాడ అతలాకుతలమైందని, కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. విజయవాడ వరద బాధితుల సహాయనిధికి సిపిఎం ఆధ్వర్యాన జిల్లాలో పలుచోట్ల బుధవారం విరాళాల సేకరణ చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం నగరంలో విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో ఒకవైపు బుడమేరు, మరోవైపు కృష్ణానది వరదలతో సగం జనాభా ముంపులో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో, ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెలగలేరు రెగ్యులేటరీ వద్ద బుడమేరుకు గేట్లు ప్రభుత్వం ఎందుకు ఎత్తివేసిందని, ఈ పరిస్థితి వస్తే ప్రజలను ఎందుకు ముందస్తు హెచ్చరించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. నిధులు విడుదల చేసి ప్రజలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.సింహాచలం, కె.నాగమణి, పి.తేజేశ్వరరావు, ఎం.ఎ.ఎస్ మూర్తి, కె.సూరయ్య, ఆర్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : వరద బాధితుల సహాయార్థం సోంపేట పట్టణంలో చేపట్టిన విరాళాల సేకరణలో రూ.21,050 ప్రజల నుంచి సేకరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సంగారు లక్ష్మీనారాయణ, కర్రి సింహాచలం, దున్న యామయ్య, పొందర చిరంజీవి, సవర జయరాం తదితరులు పాల్గొన్నారు.

లావేరు : మండల కేంద్రంలో చేపట్టిన విరాళాల సేకరణలో రూ.5,950 వసూలైంది. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.వి రమణ, ఎ.ఈశ్వరరావు, కె.రామోజీరావు, ఎ.వేణు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : మండలంలోని మెట్టూరులో చేపట్టిన విరాళాల సేకరణలో రూ.3020 వసూలైంది. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిర్ల ప్రసాద్, నిమ్మక అప్పన్న. ఎస్.తెల్లన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం : విరాళాలను సేకరిస్తున్న సిపిఎం నాయకులు



లావేరులో...



కొత్తూరులో...



సోంపేట : విరాళాలను సేకరిస్తున్న సిపిఎం నాయకులు

వీక్షిత్ ఆంధ్రా లక్ష్యంపై దృష్టిసారించాలి

మెప్మా పీడీ కిరణ్ కుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

వీక్షిత్ ఆంధ్రా 2047 విజన్ లక్ష్యంగా పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేయాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పథక సంచాలకులు ఎం.కిరణ్ కుమార్ అన్నారు. స్థానిక పట్టణ మహిళా సామాజిక వనరుల కేంద్రంలో మెప్మా జిల్లా సిబ్బంది, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఆర్‌పిలకు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ స్వయం సహాయక సంఘాలు, వీధి విక్రయదారులు, వికలాంగుల్లో సుస్థిర జీవనోపాధులు పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్‌బియు సర్వేలో గుర్తించిన నిరుద్యోగ ఔత్సాహికులతో సంఘాలు, యాచకులతో గ్రూపులు ఏర్పాటు చేసి వారికి బ్యాంకు రుణ సౌకర్యం కల్పించడం ద్వారా 2047 నాటికి భిక్షాటన లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కట్టుబడి పనిచేయాలని తెలిపారు. నిరాశ్రయులను ఆదుకునేందుకు రాత్రి వసతిగృహాల ఏర్పాటుకు సంబంధిత మున్సిపల్ కమిషనర్ల సమన్వయంతో కృషి చేయాలన్నారు. పట్టణ జీవనోపాధుల మెరుగుకై అర్బన్ మార్కెట్లు, మహిళా మార్టులు, ఒఎన్‌డిసి ఈ-కామర్స్, ఎగ్జిబిషన్లు వంటి నిర్వహణ ప్రతి నెలా చేపట్టేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మెప్మా ఎఒ ఎస్.వి రమణ, అకౌంటెంట్ ఎ.వెంకటరావు, జిల్లా సిబ్బంది రాము, వెంకటరావు, భాస్కరరావు, శ్రీకాకుళం కార్పొరేషన్, మున్సిపాల్టీల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెప్మా పీడీ కిరణ్ కుమార్

క్రీడలపై యువత ఆసక్తి పెరగాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

క్రీడలపై యువత ఆసక్తి పెంచుకుని రాణించాలని ఎమ్మెల్యేలు గొండు శంకర్, నడుకుదుటి ఈశ్వరరావు అన్నారు. జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యాన నగరంలోని శాంతినగర్ కాలనీలో గల డిఎస్ఎ ఇండోర్ స్టేడియం వేదికగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి (అంతర్ జిల్లాల) జూనియర్స్ (అండర్-19) బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమన్నారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. త్వరలోనే కోడిరామ్మూర్తి స్టేడియాన్ని అందుబాటులోకి తెచ్చి అన్ని క్రీడాంశాల్లో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలకు మెమెంటోను అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు


వివరాలను సేకరిస్తున్న బృంద సభ్యులు

గ్రామాల్లో కిడ్నీ పరిశోధన

ప్రజాశక్తి- పలాస

కిడ్ని ప్రభావిత గ్రామాల్లో ద గ్లోబల్ ఇనిస్టిట్యుట్ వైద్య బృందం ఆధ్వర్యాన బధవారం పరిశోధనలు చేసింది. ఐదు రోజుల పాటు ఈ పరిశోధనలు కొనసాగతాయి. పలాస, వజ్రపుకొత్తూరు, మందస, సోంపేట, కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి మండలాల్లో కిడ్ని ప్రభావిత గ్రామాల్లో ఈ పరిశోధన కొనసాగుతుంది. వీరికి గైడ్గా కొలంబియా యూనివర్సిటీ పర్యావరణ శాస్త్రవేత్త లెక్స్వేన్దేన్ వ్యవహరిస్తున్నారు. రెండు రోజుల పాటు సిబ్బందికి కిట్లు వినియోగంపై శిక్షణ ఇచ్చిన అనంతరం గ్రామాల్లో వారికి ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు తీసుకెళ్లారు. ముందుగా ఆయన బృందం కిడ్నీ ప్రభావితం చేసిన వారితో మాట్లాడారు. అనంతరం మట్టి, నీరు. ధూళి సేకరించి ప్రయోగశాలకు తరలించారు. పలాసలోని కిడ్ని పరిశోధన కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరికరాలతో పరిశోధనలు చేశారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల నుంచి యూరిన్, రక్తనమూనాలు సేకరించారు. వాటిలో ఎంత మేరకు వ్యాధి కారకాలు ఉన్నాయో? గుర్తించి వాటిపై పరిశోధించనున్నారు. ఐదు అంశాలపై ఈ పరిశోధన జరుగుతుందని గ్లోబల్ ఇ నిస్టిట్యూట్ వైద్యాధికారి డాక్టర్ జి.బాలాజి విలేకరులకు తెలిపారు. తొలుత పలాస మండలంలో ఈ పరీక్షలు నిర్వహించామన్నారు. అమెరికా నుంచి దిగుమతైన 120 పరీక్ష కిట్లను మొదటగా వినిగిస్తున్నామని తెలిపారు.


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మహంతి

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పిఆర్ జెఎసి సెక్రటరీ జనరల్ కెసిహెచ్ మహంతి అన్నారు. ఇంజనీర్స్ డే సందర్భంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యాన ఆర్ట్స్ కళాశాల మైదానంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. తొలిరోజు జరిగిన వాలీబాల్ పోటీల్లో ఆరు టీంలు పాల్గొన్నాయి. పాలకొండ జట్టు ప్రధమ స్థానం, ఎచ్చెర్ల జట్టు ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పని ఒత్తిడితో గడిపే ఇంజినీర్లకు క్రీడల పోటీలతో ఎంతో ఊరట దొరకుతుందన్నారు. ఈ పోటీల్లో జెఎసి కో-చైర్మన్ ఎస్.వి.ఎ.పోలినాయుడు, బి.కృష్ణారావు, ఎస్.కోదండరావు, టి.వి.వి.ఎం. రాజు, బి.అమృత్ తదితరులు పాల్గొన్నారు.

పది నుంచి గర్భకోశ చికిత్స శిబిరాలు


జయరాం

టెక్కలి రూరల్ : జిల్లాలో ఈనెల 10 నుంచి పశువులకు గర్భ కోశ చికిత్సా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పశుసంవర్ధశాఖ ఇన్‌ఛార్జి జెడి జయరాజ్ తెలిపారు. టెక్కలి ఉప పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. 10న కోటబొమ్మాళి మండలం తులసిపేటలో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఒక శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

పలువురికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

ప్రజాశక్తి- పోలాకి

జిలాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు నిమ్మాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు చింతాడ లక్ష్మణరావు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి బుధవారం సమాచారం అందింది. ఇతను సాధారణ రైతు కుటుంబంలో పోలాకి మండలం రామయ్యవలసలో 1973లో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం స్వగ్రామంలోనూ, ఆరు నుంచి ఇంటర్మీడియట్ వరకు జిఎస్ఎన్ కళాశాల ప్రియాగ్రహారంలో, బిఎస్సి అనకాపల్లి ఎఎంఎఎల్ కళాశాలలోనూ, బిఇడి పాయకరావుపేట, ఎంఎస్సి తిరుపతిలోని వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు. 1996లో డిఎస్సి ద్వారా ఎస్‌జిటిగా ఎంపికయ్యారు. చిన్నవెంకటపురం, కోటబొమ్మాళి మండలంలోనూ, 2002 నుంచి 2009 వరకు స్కూల్ అసిస్టెంట్ భౌతికశాస్త్రం నిమ్మాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 నుంచి 2017 వరకు కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, తిరిగి 2017 నుంచి నిమ్మాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఇతనికి భార్య ధనలక్ష్మి గృహిణి, కుమార్తె అన్నెపు గౌతమీప్రసాద్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు.

వజ్రపుకొత్తూరు: జిల్లాస్థాయి ఉత్తమ గురువు పురస్కారం కొప్పల రామచంద్రుడుకు దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి బుధవారం సమాచారం అందింది. మంచినీళ్లపేట


లక్ష్మణరావు, పోలాకి


జీవన్, పొందూరు


పలాస, శ్రీనివాసరావు


రామచంద్రుడు, వజ్రపుకొత్తూరు

మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వర్తిస్తున్నారు. హిరమండలం, జలుమూరు, పాతపట్నం మండలాల్లో పనిచేశారు. 2023లో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కించుకున్నారు. 35 ఏళ్లుగా తనదైన శైలిలో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తూ వారి సమగ్ర మూర్తిమత్వ వికాసానికి కృషి చేశారని తోటి ఉపాధ్యాయులు తెలిపారు. రామచంద్రుడుకి యుటిఎఫ్ నాయకులు బల్లా చిట్టిబాబు, శరత్ కుమార్, జయరాం, చౌక్కర ధర్మారావు, తిరుపతిరావు, ధనుంజయరావు, సింహాచలం, దిల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, సుజాత, సత్యవతి, శోభారాణి, మీనాక్షి, మెట్ట మోహనరావు, హేమ సుందర్, బాలకృష్ణ, అంజన్, ఉమాసుందర్, సుందరరావులు అభినందించారు.

పలాస : మండలంలోని బ్రాహ్మణతర్లా హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఇతను ప్రస్తుతం స్వగ్రామం. తను చదువుకున్న పాఠశాలలోనే పనిచేస్తున్నారు. పాఠశాలకు హాజరువ్వడంలో, సమయపాలన కచ్చితంగా పాటిస్తారు. పాఠశాల పనివేళలు కన్నా అదనపు సమయం పనిచేసి వివిధ పోటీ పరీక్షలు, పోటీలకు (సైన్స్ ఎక్జిబిషన్, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖనం) విద్యార్థులను సిద్ధం చేసి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో అనేక బహుమతులు సాధించారు. పాఠ్యపుస్తక రచయిత, విద్యార్థులకు ఉపయోగపడే మెటీరియల్ రూపొందించారు. తను స్వయంగా పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఆన్‌లైన్‌లో అప్లయి చేయడం, పరీక్షలకు తీసుకువెళ్లడం, అడ్మిషన్ అయ్యేవరకూ కెరియర్ గైడెన్స్ ఇస్తారు. సహ పాఠ్య కార్యక్రమాలు నిర్వహణలో దిట్ట. ఉద్యోగంలో చేరక ముందు నుంచే సైన్స్ క్లబ్‌లు ఏర్పాటు చేసి శాస్త్రీయ దృక్పథం కలిగించేవారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రపంచ సాగర సమ్మేళనంలో ఇతని పేపర్ ప్రెసెంటేషన్ హంటింగ్ టూ ఫార్మింగ్‌కి ప్రథమ బహుమతి వచ్చింది.

పొందూరు: పొందూరు ఎపి మోడల్‌స్కూల్ బోటనీ ఉపాధ్యాయుడు (పిజిటి) గుంటుముక్కల జీవన్‌ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అధికారులు ఎంపిక చేశారు. ఈయన బోటనీ సబ్జెక్టులో శతశాతం ఫలితాలను సాధించడంతో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈయన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంపై ప్రిన్సిపాల్ హెచ్. ప్రభాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ఎమ్మెల్యే ఫిర్యాదు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని సైలాడ గ్రామ సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం సైలాడలో పర్యటించిన ఎమ్మెల్యే రవికుమార్ గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సచివాలయ ఉద్యోగుల హాజరు పట్టిక పరిశీలించి సంతకాల డొల్లతనాన్ని గుర్తించారు. సచివాలయంలో ఉన్న ఇద్దరు ఉద్యోగులను మిగిలిన ఉద్యోగుల కోసం ప్రశ్నించగా వారు సరైన సమాధానం చెప్పకుండా నీళ్ల నమిలారు. ఆధార్ రిజిస్ట్రేషన్ పరిశీలిస్తూ సక్రమంగా విధులకు రాకుండా గైర్హాజరవుతున్న ఉద్యోగులు హాజరు పట్టికలో


కలెక్టర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

దొంగ సంతకాలు పెడుతూ ఎవరికి ఎలా నచ్చితే అలా ఉన్నతాధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సెలవులు పెట్టే విధానాన్ని ఎమ్మెల్యే గుర్తించారు. సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి రవికుమార్ సచివాల ఉద్యోగులపై కలెక్టర్, సంబంధిత అధికారులకు అక్కడ నుండే ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సక్రమంగా సేవలు అందకపోతే ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- లావేరు

విద్యార్థి దశనుంచే ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బుడుమూరు జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం ఉరిటి శ్రీనువాసరావు అన్నారు. బుధవారం పాఠశాలలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన లేకపోతే నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాదరావు, పి.గోవిందరావు, పి.తమ్మినాయుడు, ఎం.అనురాధ, కె.వెంకటరావు, చిన పెంటయ్య, రమేష్‌బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


ఎల్ మాక్స్‌లో పరిశీలిస్తున్న ఆర్‌డిఒ భరత్ నాయక్

సినిమా థియేటర్ల తనిఖీ

ఇచ్ఛాపురం : మున్సిపాలిటీ పరిధిలోని రెండు సినిమా థియేటర్లను పలాస ఆర్‌డిఒ భరత్ నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తోట వీధిలోని పూర్ణ, పట్టణంలో ఉన్న ఎల్ మాక్స్ థియేటర్లలోని సౌకర్యాలను పరిశీలించారు. తాగునీటి సదుపాయం కల్పించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్ల శుభ్రత పాటించాలని ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ వెంకటరావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఆమదాలవలస : పట్టణ పరిధిలోని 33,11 కెవి ఇండోర్ సబ్‌స్టేషన్ పరిధిలోని వెంగళరావు కాలనీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించుట, విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 6న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని విద్యుత్ శాఖ ఇఇ సత్తారు బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని కనుగులవలస, వెంగళరావుకాలనీ, గేటు ఏరియా, పాత ఆమదాలవలస, టిఎస్ఆర్ కాలేజీ, రావికంటి పేట, కుద్దిరాం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడునని తెలిపారు. వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

క్రైమ్ కార్నర్

రైలు ప్రమాదంలో యువకుడు దుర్మరణం


యువకుడి మృతదేహం

పొందూరు: పొందూరు-జి.సిగడాం రైల్వేస్టేషన్ మధ్య ఉన్న వాడ్రంగి ఫ్లైఓవర్ కింద బుధవారం జరిగిన రైలు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడు (20) మృతి చెందినట్లు జిఆర్‌పి ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. మృతుడి శరీరంపై నాచురంగు ఫుల్ హ్యాండ్ టీ షర్ట్, నావి బ్లూ ప్యాంట్ ధరించి ఉన్నాడు. కుడిచేయికి వెండి రంగు ఉన్న వాచి, మృతుడి మెడలో నలుపు రంగు తాడు, తెలుపు రంగు తాయత్తు ఉన్నాయి. మృతుడి ఆచూకీ తెలిసిన వారు ఈ కింది 9493474582 ఫోన్ నంబరుకు సమాచారం అందించాలని కోరారు.

గాయపడిన వ్యక్తి...


నరసమ్మ (ఫైల్)

బూర్జ : మండలంలోని మదనాపురంలో రోడు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు మండలంలోని మదానపురం గ్రామానికి చెందిన మజ్జి నరసమ్మ (58) మంగళవారం రాత్రి 7 గంటలకు గ్రామంలో ఉన్న చికెన్‌షాప్‌కు వెళ్లి చికెన్ కొనుక్కుని తిరిగి రోడ్డుదాటుతూ ఇంటికి వస్తుండగా అదే సమయంలో బైక్‌పై వస్తున్న వ్యక్తి బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అయితే చికిత్స కోసం 108 వాహనం ద్వారా శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు తెలిపారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని బందపల్లి సమీపంలోని కల్వర్టు వద్ద నందిగాం మండలం రాంపురానికి చెందిన బదకల కృష్ణ (45) మృతి చెందాడు. టెక్కలి మండలం నర్సింగపల్లిలో ఇతను తన అక్క బొల్ల కర్రెమ్మ ఇంట్లో ఉంటున్నాడు. గత నెల 31న తన అక్క వద్ద రూ.150 తీసుకుని మద్యం తాగడానికి అని చెప్పి వెళ్లాడు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కలా వెతికారు. బుధవారం కల్వర్టు వద్ద దుర్వాసన రావడంతో స్థానికులు మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య దుర్గమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి...


విష్ణు (ఫైల్)

కొత్తూరు : మండలంలోని నీలకంఠాపురం పంచాయతీలోని మురళీపేటకు చెందిన సనపల విష్ణు (46) అతిగా మద్యం తాగి మృతి చెందారు. ఈయన కార్పెంటరీ, విద్యుత్ మరమ్మతు పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. నేరడి కొండపై ఉన్న వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలోని పంపు షెడ్ వద్ద బుధవారం ముందుగా గుర్తు తెలియని మృతదేహం కనిపించింది. వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. దర్యాప్తు అనంతరం మురళీపేటకు చెందిన విష్ణు అనే వ్యక్తిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి భార్య అమ్మనమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ అహమ్మద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

హరిపురంలో చోరీ

మందస : మండలంలోని హరిపురం రోడ్డు సమీపాన నల్ల మోహనరావు నివాసం ఉంటున్నారు. గత నెల 31న విశాఖపట్నంలో ఉన్న తన కుమారుడు ఇంటి వద్దకు కుటుంబంతో సహా వెళ్లారు. మంగళవారం రాత్రి ఇంట్లో దొంగలు పడ్డారు. బుధవారం ఉదయం చూసి పరిసరాలకు చెందిన వారు సమాచారం ఇవ్వడంతో హటావుటన ఇంటికి చేరుకున్నారు. ఇంట్లోకి వెళ్లి చూడగా 8 తులాల బంగారం చోరీకి జరిగిందని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు, క్లూస్ టీమ్ వచ్చి పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిచ్చికుక్క స్వైరవిహారం
27 మందికి గాయాలు

పొందూరు: మండల కేంద్రంలోని మహరాజా మార్కెట్‌లో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. మార్కెట్‌కు సరుకులు కొనుగోలు కోసం వచ్చిన వారిపై, స్థానికులపై దాడిచేసింది. కనిపించిన వారిపై దాడి చేయడంతో 27 మందికి గాయాలయ్యాయి. కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. కుక్కదాడిలో గాయపడిన వారు స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందారు. తీవ్రంగా గాయపడిన వారిలో పొందూరుకు చెందిన జి.అన్నాజీ, వి.వెంకట గోవిందరావు, ఆర్.పారారావు, గారపేటకు చెందిన యు.సుజాత, ఎ.ప్రదీప, వి.జోగలమ్మ, వి.చిరంజీవి, మజ్జిలపేటకు చెందిన వి.మల్లేశ్వరరావు ఉన్నారు. అయితే మార్కెట్‌లో గత కొన్ని నెలలుగా కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుం డడంతో మార్కెట్‌కు వచ్చే కొనుగోలు దారులు హడలిపోతున్నారు. బుధవారం భయపడినట్లుగానే కుక్క దాడిచేయడంతో గాయాల పాలయ్యారు. పంచాయతీ సిబ్బంది కుక్కలను నిరోధించాలని కోరుతున్నారు.

జైహింద్ ఫౌండేషన్ ఉదారత

'ప్రజాశక్తి' కథనానికి స్పందన


ఆర్థికసాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కవిటి: 'ఆయువు కోసం ఆరాటం' అంటూ శ్రీకాకుళం మెడికవర్ ఆస్పత్రిలో జీవన్మరణ సమస్యలో ఉన్న వలస కూలీ బదకల అప్పారావు దీనస్థితిపై శనివారం 'ప్రజాశక్తి' ప్రచురించిన కథనానికి దాతలు ఉదారంగా స్పందిస్తున్నారు. ఈ క్రమంలో జైహింద్ సేవా ఫౌండేషన్ సంస్థ సభ్యులు బుధవారం ప్రగడపుట్టుగ గ్రామానికి చేరుకుని అప్పారావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అంతేకాకుండా తమ సంస్థ తరుపున రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యుడు, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షుడు పాండవ చంద్రశేఖర్ మాట్లాడుతూ దయనీయ స్థితిలో ఉన్న అప్పారావును స్థానిక స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఉదారంగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు తలగాణ కామేష్, కర్రి అశోక్, మద్దిల విశాల్, గ్రామస్తులు ముత్యాల కుర్మారావు, బదకల అఖిల్, బదకల శివ, వంజరాన జయరాం తదితరులు పాల్గొన్నారు.


సోంపేట : మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

మట్టి వినాయకుడిని పూజిద్దాం

సోంపేట: భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించేందుకు, పర్యావరణ పరిరక్షణకు ప్రజలు వినాయక మట్టి గణపతినే పూజించాలని, ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని స్థానిక ఎస్ఎస్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఫౌండేషన్ కార్యాలయం వద్ద బుధవారం మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినాయక ప్రతిమలలో ప్లాస్టో పారిస్, థర్మోకోల్ వాడటం వల్ల అందులో ఉన్న రసాయనాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని అన్నారు. తాగునీటి చెరువులు, సముద్ర జలాలు కలుషిత మవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ ఎ.వి.రామకృష్ణ, డాక్టర్ ఇరోతు లక్ష్మీనారాయణ, వజ్జ కృష్ణ, చిత్రాడ శేఖర్, గున్న ధనుంజయ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: పర్యావరణ పరిరక్షణకు మనమంతా మట్టి గణపతిని పూజిద్దామని స్థానిక గాంధీ ఆస్పత్రి వైద్యులు, రుచి హెల్త్ డ్రిక్స్ సంస్థ అధినేత డాక్టర్ హెచ్.సతీష్ అన్నారు. డాక్టర్ రుచి డ్రిక్స్ సంస్థ ఏజెంట్ ద్వారా ఉచితంగా 18 వేలు మట్టివినాయకులను తయారీ చేయించారు.

చెత్తకుప్పలతో రోగాలు

ఆమదాలవలస : గ్రామాల వీధుల్లో చెత్తపోగులు తీయకుంటే ప్రతి ఇంట్లో రోగాలు తిష్ట వేస్తాయని వెలుగు ఎపిఎం పైడి కూర్మారావు అన్నారు. బుధవారం మండలంలోని కొర్లకోట పంచాయతీలో కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శానిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో నీటినిల్వలు పేరుకుపోయిన ప్రాంతాలతో పాటు, రోడ్డు పక్కన చెత్త పోగులు వేస్తున్న ప్రాంతాలను పరిశీలించి త్వరితగతిన తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఫీవర్ సర్వే ప్రకారం గ్రామాల్లో నీటినిల్వలు, చెత్త పోగులు ఉండడం వలన దోమలు వృద్ధి చెంది ప్రజలు అనేక రకాల రోగాల బారిన పడుతున్నట్లు వివరించారు. సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు అందరూ సమిష్టిగా పనిచేసి గ్రామాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న ఎపిఎం కూర్మారావు

అనుమతి లేని మండపాలపై చర్యలు

సరుబుజ్జిలి: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వినాయక చవితి మండపాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని ఎస్ఐ బి.నిహార్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి పర్యటించి గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్న కమిటీలతో నిబంధనలపై అవగాహన కల్పించారు. రొట్టవలస ప్రధాన రహదారికి ఆనుకొని ఏర్పాటు చేసిన రెండు భారీ గణేష్ మండపాలను ఆయన పరిశీలించి కమిటీ సభ్యులు ముందుగా పోలీస్ శాఖ తెలియజేసిన నిబంధనలను అనుసరించి ఒప్పంద పత్రాలు మీ సేవలో రిజిస్టర్ చేయాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా నిబంధనలు పాటించాలన్నారు. అక్రమ విద్యుత్ వినియోగించకుండా విద్యుత్‌శాఖ నిబంధనల మేరకు ముందస్తు చెల్లింపులు చేపట్టాలన్నారు. విద్యుత్‌శాఖ ఎఇ పి.వి.అప్పలనాయుడు, ఆమదాలవలస అగ్నిమాపక అధికారి పి.చక్రధరరావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కృషి ప్రశంసనీయం

డిఇఒ తిరుమల చైతన్య

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాకు తలమానికమైన ఎన్‌టిఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు స్కూలు అభివృద్ధి కోసం చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య అన్నారు. విద్యార్థుల కోసం రూ.ఐదున్నర లక్షల వ్యయంతో నిర్మించిన భోజనశాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూలు విద్యార్థుల సంఖ్యను పెంచే కృషి చేయాలన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొగిరి సుగుణాకర్‌రావు అన్నారు. స్కూల్ అభివృద్ధి కోసం విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించడం, ఉపాధ్యాయులకు అన్ని విధాల అండదండలు అందిస్తూ పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషి తమకెంతో నూతన ఉత్సాహానిస్తుందని ప్రధానోపాధ్యాయులు సిహెచ్. దేవ దత్తానంద్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల బోధనా సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను శాలువలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి.జి.కె.మూర్తి, జామి భీమశంకరరావు, పేర్ల కామరాజు, పాలిశెట్టి మల్లిబాబు, ఢిల్లీ భాస్కరరావు, చెబోలు బాబ్జి, కె.ఫల్గుణరావు, కె.ఎల్.ఎన్.మూర్తి, ఎం.శ్రీనివాస రావు, టి.బాలమురళీ కృష్ణ పాల్గొన్నారు.


భోజనశాలను ప్రారంభిస్తున్న డిఇఒ తిరుమల చైతన్య


మొక్కలు నాటుతున్న యోగేశ్వరరావు

మొక్కలు నాటి సంరక్షిద్దాం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వం ప్రారంభించిన వనమహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పెద్దఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షిద్దామని బిఎస్ఎన్ఎల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ యోగేశ్వరరావు పిలుపునిచ్చారు. నగరంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ హర్షవల్లి ఆధ్వర్యాన మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎజిఎం హాజరై మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ హర్షవల్లి శ్రీకారం చేపట్టడం అభినందనీయమన్నారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎన్.ఎస్.వి ప్రసాద్ (హరికాప్రసాద్) మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 361ఎ ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. పచ్చని చెట్టే ప్రగతికి సోపాన మార్గమని గుర్తెరగాలన్నారు. కార్యక్రమంలో కలబ్ అధ్యక్షులు వావిలపల్లి జగన్నాథనాయుడు, సెక్రటరీ మణిశర్మ, ఉపాధ్యక్షులు తర్లాడ అప్పలనాయుడు, కోశాధికారి లక్ష్మీకాంత్, లక్ష్మీపతి, మెంబర్‌షిప్ కమిటీ చైర్‌పర్సన్ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.కూర్మారావు, మజ్జి సుమన్, నిహార్ నాయుడు, న్యాయవాదులు గొంటి చంద్రమోహన్, గొంటి జ్యోతిర్మయి, వాసు తదితరులు పాల్గొన్నారు.


పత్రాన్ని అందుకుంటున్న పోలుమహంతి

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా పోలుమహంతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా పోలుమహంతి ఉమామహేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని సారవకోట మండలం మదనాపురానికి చెందిన ఉమామహేశ్వరరావు బిసి సంక్షేమశాఖలో సంక్షేమాధికారిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం ఆయన పలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఆయనను జిల్లా అధ్యక్షునిగా నియమించారు.

'పివిటిజి' గ్రామసభలు

నందిగాం: మండలంలో రథజన, బొడ్డపాడు పంచాయతీలో బెల్లుకోల, భైరిబొడ్డపాడు, సవర నీలాపురంలో పివిటిజి గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశిరేఖ, మండల అభివృద్ధి అధికారి టి.రాజారావు, వెలుగు ఎపిఎం జాంబవతి, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

డిఎల్‌పిఒ పరిశీలన

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలో పరశురాంపురం, జాడుపల్లి గ్రామాల్లో టెక్కలి డిఎల్‌పిఒ ఐ.వి.రమణ బుధవారం సందర్శించారు. పారిశుధ్యంలో భాగంగా కాలువలను పరిశీలించారు. అలాగే చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. గ్రామల్లోని పారిశుధ్యాన్ని పరిశీలించారు. పారిశుధ్యం లోపించకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈయనతో పాటు ఎంపిడిఒ పడాల చంద్రకుమారి, ఇఒపిఆర్‌డి తిరుపతి పట్నాయక్, సర్పంచ్ తెంబూరు ప్రసాదరావు, కన్నబాబు, కార్యదర్శి శివాజీ తదితరులున్నారు.


కాలువలను పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ రమణ


లావేరు : పూడికలను తొలగిస్తున్న ప్రొక్లెయినర్

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- లావేరు

మండల కేంద్రం లావేరులో కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం జెసిబి సహాయంతో గ్రంథాలయం, పశువుల ఆస్పత్రి సమీపంలో ఉన్న కాలువల్లో కొన్నాళ్లుగా పేరుకుపోయిన పూడికలను తీసి ట్రాక్టర్లు ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. మురుగు కాలువలు పూర్తిగా పూడికలు పేరుకుపోవడంతో వర్షాలు వస్తే ఇటీవల కాలువల్లో వర్షపు నీరు ప్రవహించే అవకాశం లేకపోవడంతో రహదారి పూర్తిగా వరదమయం కావడంతో నివాసాలు జలమయమయ్యాయి. ఈ పూడికలు తొలగించడంతో మురుగునీరు, ఈగలు, దోమలతో ఇక్కట్లు తగ్గుతాయని స్థానికులు అంటున్నారు.



ఇచ్ఛాపురం : ప్రొక్లెయినర్‌తో తొలగిస్తున్న పూడికలు

ఇచ్ఛాపురం : గ్రామ పంచాయతీలో ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని సర్పంచి పి.రాజశేఖర రెడ్డి తెలిపారు. బుధవారం గ్రామంలో పారిశుధ్య పనులు, జెసిబితో కాలువలో సిల్ట్ తీసివేత పనులు చేపట్టి కాలువలను శుభ్రపరిచి బ్లీచింగ్ జల్లారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మెరుగు సూర్యనారాయణ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురువులకు శుభాకాంక్షలు

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవానికి స్వాగతం పలుకుతూ 'గురు' ఆకృతిలో మండలంలోని బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం మానవహారంగా ఏర్పడ్డారు. గురువులపై తమ భక్తిని చాటుకున్నారు.

- ప్రజాశక్తి, సంతబొమ్మాళి




కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న సుభాషిణి

సిఎం సహాయనిధికి రూ.10 వేలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విజయవాడ వరద ముంపు బాధితులకు తనవంతుగా రూ.పదివేల ఆర్థికసాయాన్ని విశ్రాంత తహశీల్దార్ సిహెచ్ సుభాషిణి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు అందజేశారు. రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, విశ్రాంత అదనపు జాయింట్ కలెక్టర్ పి.రజనీకాంతరావుతో కలిసి బుధవారం ఆమె ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేశారు. సర్వం కోల్పోయి వీధిన పడిన వారిని ఆదుకునేందుకు తనవంతుగా సిఎం సహాయ నిధికి ఈ మొత్తాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఆమె చెప్పారు.


మాట్లాడుతున్న రైతు శిక్షణా కేంద్రం శాస్త్రవేత్త సూర్యకుమారి

నత్రజని వాడకాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి- జి.సిగడాం

నిద్దాం గ్రామ రైతుసేవా కేంద్రం పరిధిలో ఆత్మ సౌజన్యంతో రైతు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఎఒ వై.శారద మాట్లాడుతూ ఈ పంట నమోదు ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతిఒక్క రైతు పండించిన పంటకు పంట నమోదు చేసుకోవాలన్నారు. రైతు శిక్షణా కేంద్రం శాస్త్రవేత్త సూర్యకుమారి మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. అధిక నత్రజని వాడకాన్ని తగ్గించాలన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచాలన్నారు. ఏరువాక శాస్త్రవేత్త జ్యోతిబసు మాట్లాడుతూ కలుపు మందులు వినియోగాన్ని, వాటి ప్రాముఖ్యతను వివరించారు. సీనియర్ శాస్త్రవేత్త చిట్టిబాబు సుడిదోమ, దానితీవ్రత, నివారణకు కాలిబాటలు తీసుకోవాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనువైన వ్యవసాయ పద్ధతులను డిఆర్‌సి త్రినాథస్వామి తెలిపారు. కార్యక్రమంలో జోజుబాబు, సూర్యకుమారి, భానుప్రియాంక, సర్పంచ్ మీసాల రవి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎ.లక్ష్మీనారాయణ, నారాయణరావు, నవీన్, రైతులు పాల్గొన్నారు.


సోంపేట : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వెంకటరమణ

ధరలను నియంత్రించాలి

ప్రజాశక్తి- సోంపేట

నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువులు ధరల తగ్గింపుపై ఈ నెల ఒకటి నుంచి ఆరు వరకు జరిగే ప్రచార, నిరసన కార్యక్రమాలకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను సోంపేటలో బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయన్నారు. ధరలు నియంత్రణ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనేకసార్లు పెంచి అవస్థలకు గురి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సాలీనా నారాయణస్వామి, ఎపి మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి పుక్కల అరెలమ్మ, అయినింటి లోకనాథం, సోమేశ్ లోకనాథం, హరిపోత్రో పాల్గొన్నారు.

టెక్కలి : సిపిఐ ప్రచార వారోత్సవాల్లో భాగంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.యుగంధర్, కుమార్, రామారావు, సింహాచలం, రాము, ప్రసాద్‌లు పోస్టర్‌ను ఆవిష్కరించారు.


పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి విజయ భాస్కర్

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

వరి పంటలో వర్షాల వలన ఆకుచుట్టు పురుగు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని వ్యవసాయాధికారి డి. విజయ్ భాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని తిరుపతిపాలెంలో పొలాలను సందర్శించారు. ఎసిఫేట్ 500 గ్రాములు, హైడ్రో క్లోరైడ్ 300 గ్రాములు, ప్రొఫోనోఫాస్ 300 ఎంఎల్ వీటిలో ఏదో ఒక మందు 200 లీటర్ నీటిలో కలిపి ఎకరాకు 15 ట్యాంకులు స్ప్రే చేయాలన్నారు. కాలిబాటలు తీసుకుంటే వరిపంట మంచి దిగుబడి వస్తుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే ఆర్‌ఎస్‌ఎలో ఉన్న సిబ్బందిని కలిసి సలహాలు తీసుకోవాలన్నారు.

అధ్వానంగా రోడ్డు

ప్రజాశక్తి- పలాస

మండలంలోని చినంచల పంచాయతీ గోదావరి నుంచి మెళియాపుట్టి మండలం సంతలక్ష్మీపురం పంచాయతీ గుడ్డిభద్రకు వెళ్తే రహదారి అధ్వానంగా తయారైంది. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరడంతో బురదమయంగా మారుతుంది. దీంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. దశాబ్దాల కాలంగా తారు రోడ్డుకు నోచుకోకపోవడంతో అవస్థలు వర్ణనాతీతం. రోడ్డు కేవలం రెండున్నర కిలోమీటర్లే ఉంటుంది. అటు పలాస నియోజవర్గానికి, ఇటు పాతపట్నం నియోజవర్గానికి శివారు ప్రాంతం కావడంతో ఎవరూ పట్టించుకోవడం లేదు. అత్యవసర సమయంలో కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి. ఈ రహదారులు సుమారు వంద గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు చేస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి రహదారులను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


బురదమయంగా మారిన రోడ్డు

పౌష్టికాహారంతో ప్రయోజనాలు


ఎచ్చెర్ల : పోషకపదార్థాల ప్రదర్శన

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండలం కింతలిమిల్లు అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించినట్టు సిడిపిఒ డోల పాపినాయుడు తెలిపారు. ప్రభుత్వం ద్వారా బాలింతలకు, చిన్నారులకు, గర్భిణీలకు అందిస్తున్న వివిధ పోషకాహార పదార్థాలను ప్రదర్శన చేశారు. సూక్ష్మ స్థూల పోషకాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వీటివలన శారీరక, మానసిక వికాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్ సావిత్రి, ఎఎన్ఎం కృష్ణవేణి, మహిళా పోలీస్ పద్మ, కింతలిమిల్లు అంగన్వాడీ కార్యకర్త శిరీష, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నాగరాణి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో బెల్లుపడా కాలనీ, గంభీర వీధి, రామలింగేశ్వర వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ పోషకాహారం తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. కౌన్సిలర్లు గువ్వాడ ప్రదీప్, జి.శేఖర్, సూపర్ వైజర్ సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యం

కోటబొమ్మాళి: అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యమని స్థానిక ఐసిడిఎస్ సిడిపిఒ


అవగాహన కల్పిస్తున్న హైమావతి


ఇచ్ఛాపురం : మాట్లాడుతున్న సిడిపిఒ నాగరాణి

సిహెచ్.హైమావతి అన్నారు. మండలంలోని గంగరాం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు పిల్లలకు అందించే పోషణపై, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. బాలింతలు, గర్భిణులు పాటించవలసిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన ఆహారం ప్రమాణాలు అంగన్వాడీ ద్వారా వారికి పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంపై వివరించారు. కార్యక్రమంలో ఎసిడిపి పిఒ కె.రూపలత, సూపర్‌వైజర్లు సత్యప్రియ, పద్మలత, హెల్త్ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్.శ్రీలత, వై.నాగరత్నం, నాయకులు పేడాడ వెంకటరావు, శివరాం, సుంకరి గణపతిరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం తగదు

ప్రజాశక్తి- పాతపట్నం

ఎమ్మెల్యే మామిడి గోవిందరావుపై తప్పుడు ప్రచారం చేయడం తగదని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పైల బాబ్జీ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణా, భూ దందాలు, ప్రయివేటు బస్సులపై అనవసర వసూళ్లు, అధికారుల బదిలీ ప్రక్రియపై అక్రమ వసూళ్లు అంటూ వైసిపికి చెందిన పత్రికలో వచ్చిన కథనాల్లో వాస్తం లేదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే వాహనాల ఆశీల వేలంపాట జరిగిందన్నారు. మండలంలోని బడ్డుమర్రి పంచాయతీ కోనంగిలో సుమారు 15 ఎకరాలు వైసిపి కార్యకర్తలు ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో సైలాడ సతీష్, తిడ్డిమి చెన్నయ్య, సర్పంచ్ సిర్ల జోగారావు, సీర్ల ప్రభాకరరావు, బెజ్జపల్లి నీలకంఠం, గాంధీ పాల్గొన్నారు.


ఇంటింటా ఫీవర్ సర్వే చేపడుతున్న వైద్య సిబ్బంది

బుడతవలసలో ఇంటింటా సర్వే

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని బుడతవలస పంచాయతీ మెట్టవలసలో ఫీవర్ సర్వే బుధవారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎఎన్ఎం ఎచ్చెర్ల భవాని ఆధ్వర్యంలో ఇంటింటా నిర్వహించారు. కుటుంబంలో ఎవరు జ్వరంతో బాధపడుతున్నారు, ఎంతమంది ఉన్నారని సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రామినాయుడు, ఎంఎల్‌హెచ్‌పి భవానీ, ఆశాకార్యకర్త సావిత్రి, అంగన్వాడీ కార్యకర్త ఎం.వరలక్ష్మి పాల్గొన్నారు.



కారు వెనుక పేరుపై రాసిన గ్రీజు

వైస్ చైర్‌పర్సన్ వాహనంపై తప్పుడు రాతలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి వాహనం, గోడలపై గుర్తుతెలియని వ్యక్తులు గ్రీజ్‌తో తప్పుడు రాతలు రాశారు. ఆమె కారు వెనుక భాగాన ఉన్న స్వర్ణమణి పేరును గ్రీజు రాసి కప్పేశారు. గుర్తు తెలియని దుండగుల చర్యలకు భయపడే ప్రసక్తే లేదన్నారు. వైసిపికి అనుకూలంగా ఫేస్‌బుక్‌లో కొన్ని వార్తలను షేర్ చేయడంతో కొంతమంది వ్యక్తులు నచ్చక వాహనంపై తన పేరును కప్పివేయడం దారుణమన్నారు. ఇటువంటి చర్యలను స్వర్ణమణి, న్యాయవాది లాభాల శంకర్ తీవ్రంగా ఖండించారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండలంలోని తెప్పలవలసలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయం, సమానత్వం కోసం పోరాడడానికి తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, పిన్నింటి భానోజీ నాయుడు, లెంక శ్యాం, లెంక ప్రభ, డాక్టర్ నాగేశ్వరావు, కనకారావు, ముక్కు ఆదినారాయణ, దుంగ శ్రీరాములు, అప్పలసూరి, శివాజీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థి చదువుకయ్యే ఖర్చు భరిస్తా

గ్రామానికి చెందిన యాగాటి రామప్పడు దురదృష్టవశాత్తు మృతి చెందాడనే విషయం గ్రామస్తులు ఎమ్మెల్యేకు తెలియజేయడంతో మృతి చెందిన రామప్పడు కుమారుడు గగన్‌కు తన ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఫ్రీగా చదివిస్తానని ఎమ్మెల్యే ఎన్ఇఆర్ హామీ ఇవ్వటంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

అలాగే మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, రణస్థలం మండలం ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసి టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షులు మహంతి పెద్దరామునాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి చిల్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న ఎంఎంఎస్ అధ్యక్షులు ధనలక్ష్మి


ప్రజాశక్తి- ఆమదాలవలస

మహిళా సంఘాలు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా నడచుకోవాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి అన్నారు. బుధవారం పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయం పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్న ఆశయంతో ప్రభుత్వం ఉమెన్ లెడ్ ఎంటర్ ప్రైజస్ పేరుతో సంఘాల్లో గల మహిళలకు వ్యక్తిగతంగా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సంఘం తమ పొదుపు నిల్వలను ఇంటర్నల్ లెండింగ్ చేసుకొని తరువాత మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం గ్రామ సంఘాల ద్వారా స్త్రీనిధి రుణాలు వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఎపిఎం పైడి కూర్మారావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వినియోగించుకొని ప్రతిమహిళ తమ పిల్లలను చదివించుకోవడంతో పాటు కుటుంబ ఆదాయాన్ని మెరుగుపరుచుకునే ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు వేణమ్మ, రేణుక, అకౌంటెంట్ రోజాతో పాటు క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు 'వరం'

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగర వాసులకు ఎల్లప్పుడు మున్సిపల్ మాజీ చైర్మన్ అంధవరపు వరహ నర్సింహం గుర్తుండిపోతారని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. వరం జయంతి సందర్భంగా బుధవారం నగరంలోని ఏడురోడ్ల జంక్షన్ వద్ద వరం కుటుంబసభ్యులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం అన్న క్యాంటిన్ ఆవరణలో 15 మందికి తోపుడు బళ్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం అన్న క్యాంటిన్ కోసం వరం కుటుంబసభ్యులు రూ.3లక్షల విరాళాన్ని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పైడిశెట్టి జయంతి, వరం కుమారులు ప్రసాద్, సంతోష్ ఎమ్మెల్యేకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు


ఎమ్మెల్యేకు చెక్కును అందజేస్తున్న వరం కుటుంబసభ్యులు

యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు, కళింగ వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, బిజెపి రాష్ట్ర నాయకులు పైడి వేణుగోపాలం, జిల్లా నాయకులు పైడి రాజారావు, కళింగ కోమటి సంఘం జిల్లా అధ్యక్షులు తంగుడు జోగారావు, ఊణ్ణ నాగరాజు, కోరాడ రమేష్, అందవరపు రఘు, అందవరపు గోవిందరాజులు, బరాటం నాగేశ్వరరావు పాల్గొన్నారు.


యూనిఫారాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

యూనిఫారాలు వితరణ

రణస్థలం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1992 నుంచి ఈ ఏడాది వరకు చదువుకున్న ఒకేషనల్ విద్యార్థులు ఈ ఏడాది మొదటి సంవత్సరం చదువుతున్న 30 మంది ఒకేషనల్ విద్యార్థులకు రెండు జతలు చొప్పున యూనిఫామ్స్‌ను బుధవారం కళాశాలలో అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జె.విజయలక్ష్మి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేయడం చాలా అభినందనీయమన్నారు. ఈ కళాశాలలో గత 30 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఒకేషనల్ అధ్యాపకులు కె.జగదీష్ పాత్రో, వై.శ్రీనివాసరావు కళాశాల అభివృద్ధికి, విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు వరుసలో ఉంటారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము ఎన్నో రంగాల్లో స్థిరపడ్డామని, తాము చదువుకున్న కళాశాల రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో అందరం డబ్బులు సేకరించి యూనిఫామ్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే పూర్వ విద్యార్థి డి.కుమారస్వామి కంప్యూటర్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, బి.సురేంద్ర, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితో ఫలితాలు

సెట్‌శ్రీ సిఇఒ ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నైపుణ్యాభివృద్ధితో పాటు మెళకువలను నేర్చుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించగలరని సెట్‌శ్రీ సిఇఒ ప్రసాదరావు అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఐఎల్ఒ సంయుక్తంగా నగరంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావుతో కలిసి బుధవారం మాట్లాడారు. పారిశ్రామికవేత్తలు ఉత్పాదకతపై ఆసక్తి కలిగి ఉంటారని, ఉత్పత్తితో పాటు వ్యాపార దృక్పథం కలిగి ఉంటేనే లాభాలను సాధించడం సాధ్యమవుతుందన్నారు. వ్యాపార నిర్వహణ శక్తిసామర్థ్యాలను పెంచుకోవడంలో నేర్పు కలిగి ఉండాలన్నారు. ప్రాజెక్ట్ నివేదిక తయారీ, మార్కెట్ మెళకువలు, నిర్వహణ శక్తి సామర్థ్యం, ఖాతా పుస్తకాల నిర్వహణ, ఉత్పత్తి సామర్థ్యం, సేల్స్ మార్కెటింగ్‌పై వివరించారు. జిల్లా ఉపాధి అధికారి కె.సుధ మాట్లాడుతూ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. ఎల్‌బి ఆగ్రో ప్రోడక్ట్స్ ఎమ్‌డి గీతా శ్రీకాంత్ వ్యాపార నిర్వహణలో తనకు ఎదురైన సవాళ్లను వివరించారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి సాయి శ్రీనివాస్, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, ఐఎల్ఒ మాస్టర్ ట్రైనర్ మోహన్ కుమార్, ఎపిఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్ శేషగిరిరావు, ఎడిఎస్‌డిఒ చంద్రమౌళి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాదరావు

ఎమ్మెల్యే పరామర్శ

ఆమదాలవలస: మున్సిపాలిటీ, మండలంలోని పలు వార్డులు, గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన టిడిపి కుటుంబాలను ఎమ్మెల్యే కూన రవికుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని కనుగులవలసలో మండల టిడిపి అధ్యక్షుడు నూక రాజు నివాసం వద్ద విలేకరులతో మాట్లాడుతూ విజయవాడలో వరదలు విలయతాండవం చేసి బాధితులు హాహాకారాలు చేస్తుంటే ప్రభుత్వం వరద సహాయక చర్యల్లో విఫలమయ్యిందంటూ వైసిపి నాయకులు పిచ్చి ప్రేలాపనలు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో బుడమేరు కరకట్లను పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేయడం వలనే నేడు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి న్యాయ విభాగ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పేడాడ సూరపు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూన అప్పలనాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ఎల్ఎంఎస్‌తో చోరీల నివారణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్


మాట్లాడుతున్న సిఐ

మేజర్ పంచాయతీ టెక్కలిలో తమ గృహాలను విడిచి తమ బంధువులు ఇంటికి వెళ్లేటప్పుడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇస్తే లాక్ మానిటరింగ్ సిస్టం ద్వారా సిసి కెమెరాలు అమర్చి నిఘా ఏర్పాటు చేస్తామని టెక్కలి అర్బన్ సిఐ అంబటి విజయకుమార్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించు కుంటే దొంగతనాలు లేకుండా నివారించవచ్చన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు బహిరంగంగా మద్యం తాగడం, బెల్టుషాపులు, ఈవ్ టీజింగ్, మాదకద్రవ్యాల వంటి కొన్ని అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. టెక్కలిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని ట్రాఫిక్ చర్యలు చేపడతామని, వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి న్నారు. ప్రతిఒక్కరూ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అనుమతుల కోసం ఎస్ఐ, పంచాయతీ, రెవెన్యూ అధికారులు కలిపి అనుమతులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రతిఒక్కరు మైక్ పర్మిషన్ కూడా తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాలు రాత్రి 11 గంటల లోపల నిమజ్జనం చేయలని, లేదంటే కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.


పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ రమేష్ నాయుడు

పారిశుధ్య పనులు పరిశీలన

పలాస: గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నామని ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు అన్నారు. మండలంలోని రెంటికోటలో బుధవారం చేపడుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు దృశ్య ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తుగా పారిశుధ్య పనులు చేపడుతున్నామని తెలిపారు. వారం రోజులు పాటు గ్రామాల్లో పారిశుధ్య పనులు కొనసాగుతాయని అన్నారు. ఎక్కడా చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేయిస్తామన్నారు. తాగునీటి కుళాయిలు, కాలువల్లోని పూడికలను తొలగిస్తున్నామని అన్నారు. ఈయన వెంట పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, కార్యదర్శి ఉన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రామ్మోహనరావు

గురువును గౌరవిద్దాం

ఆమదాలవలస: భారత మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయుల సేవలను కొనియాడే కార్యక్రమాన్ని గ్రామాల్లో చేపట్టాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు జనసేన నాయకులకు సూచించారు. బుధవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జనసేన నాయకులు అందరూ వారివారి గ్రామాల్లో పాఠశాలలను సందర్శించి సంబంధిత ఉపాధ్యాయులకు పువ్వులు, పండ్లు అందజేస్తూ గురు వందనం పేరుతో కార్యక్రమం నిర్వహించి గౌరవించాలని తెలిపారు. అనంతరం గురువును గౌరవిద్దాం - ఊరి బడిని కాపాడుకుందాం అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. జనసేన నాయకులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ దేవేంద్ర రెడ్డి

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఎయిడ్స్ వంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే సురక్షితం కాని సంబంధాలతో కండోమ్ వాడాల్సిన ఉందని డాక్టర్ దేవేంద్ర రెడ్డి అన్నారు. బుధవారం ఎఎస్‌పేట అప్పర్ ఇండియా ట్రాన్స్‌ఫోర్ట్ వద్ద కండోమ్ బాక్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రక్కు ఆపరేటర్లకు ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కండోమ్ బాక్స్‌లు పైడి భీమవరం నుంచి ఇచ్ఛాపురం బోర్డర్ వరకు ఉన్న ట్రాన్స్‌ఫోర్ట్ కంపెనీల వద్ద కండోమ్ బాక్స్‌లు పెట్టడం జరుగుతుందని ప్రాజెక్టు మేనేజర్ ఎం.మాధవరావు తెలిపారు. ఎయిడ్స్ ఏ విధంగా వ్యాపిస్తుంది, నియంత్రణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ అరుణ్ కుమార్, శుక్ల, వై.రవికుమార్, ఆశవర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


విధులు నిర్వర్తిస్తున్న స్వీపర్ సూరమ్మ

గ్రంథాలయానికి గ్రహణం

కోటబొమ్మాళి: మండల కేంద్రంలోని శాఖాగ్రంథాలయానికి గ్రహణం పట్టిందని చెప్పకతప్పదు. ఒకప్పుడు ఈ గ్రంథాలయానికి కోటబొమ్మాళి పంచాయతీ, మండలంలోని విద్యార్థులు, నిరుద్యోగులు రావడంతో కళకళలాడేది. ప్రస్తుతం ఈ గ్రంథాలయం పంచాయతీకి వెళ్లే రోడ్డులోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన శిథిలావస్థ భవనంలో ఉంది. పైగా దీనికి నేమ్ బోర్డు లేకపోవడంతో గ్రంథాలయం ఎక్కడ ఉందో పాఠకులకు తెలియడం లేదు. ఇక్కడ గ్రంథాలయాధికారిగా పనిచేస్తున్న బ్రహ్మం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఇప్పటి వరకు కొత్త గ్రంథాలయాధికారిని ప్రభుత్వం నియమించకపోవడంతో అందులో పనిచేస్తున్న స్వీపర్ గేదేల సూరమ్మమే అన్ని. ఆమె నిరక్షరాసులు కావడంతో గ్రంథాలయ తలుపులు తీయడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి. ప్రస్తుతం ఈ గ్రంథాలయానికి న్యూస్ పత్రికలు ఏవీ రావటం లేదు. ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవని పాఠకులు వాపోతున్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టిసారించి గ్రంథాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని కోరుతున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక అనుబంధం

శ్రీకాకుళం

గురువారం 5-9-2024 8 పేజీలు

స్ఫూర్తి ప్రదాత
డాక్టర్ సర్వేపల్లి

'దేశాన్ని తీర్చిదిద్దే మేధావులు ఉపాధ్యాయులే' అని నమ్మే మంచి ఉపాధ్యాయులు, గొప్ప తత్వవేత్త, రాజకీయ నాయకుడు అయిన 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నేడు. భావితరానికి పునాది వేసే భవిత శిల్పులు ఉపాధ్యాయులు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో కీలకపాత్ర పోషిస్తారు. ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థులను మలిచే తీరు వారి భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. వ్యక్తిత్వ వికాసంతో బాలల్లో మానవతా విలువలు పెంపొందించేందుకు బోధనా విధానమే కీలకం. అందుకే భారతదేశంలో గురువును సాక్షాత్తూ దేవుళ్లతో పోల్చి పూజించారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతులను వెలిగించే గురువులకు మనదేశంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. దానిలో భాగమే సెప్టెంబర్ 5న జరుపుకొనే ఉపాధ్యాయ దినోత్సవం.



భావితరానికి పునాది వేసే భవిత శిల్పులు ఉపాధ్యాయులు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో కీలకపాత్ర పోషిస్తారు. ఉపాధ్యాయుల బోధనావిధానం, విద్యార్థులను మలిచేతీరు వారి భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. వ్యక్తిత్వ వికాసంతో బాలల్లో మానవతా విలువలు పెంపొందించేందుకు బోధనా విధానమే కీలకం. అందుకే భారతదేశంలో గురువును సాక్షాత్తూ దేవుళ్లతో పోల్చి పూజించారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతులను వెలిగించే గురువులకు మనదేశంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. దానిలో భాగమే సెప్టెంబర్ 5న జరుపుకొనే ఉపాధ్యాయ దినోత్సవం.

'దేశాన్ని తీర్చిదిద్దే మేధావులు ఉపాధ్యాయులే' అని నమ్మే మంచి ఉపాధ్యాయులు, గొప్ప తత్వవేత్త, రాజకీయ నాయకుడు అయిన 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నేడు. ఆయన స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి. మద్రాస్ ప్రెసిడెన్సీలోని తిరుత్తణిలో సర్వేపల్లి (మిగతా...2లో)







ఊరంతా ఉపాధ్యాయులే


తోలాపి గ్రామం వ్యూ

ప్రజాశక్తి- పొందూరు

వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవనం సాగించేవారు... తాము పడ్డ కష్టం తమ పిల్లలు పడకూడదని, మారుతున్న కాలానుగుణంగా తమ పిల్లలు కూడా మారాలనే ఉద్దేశంతో ఉన్నతంగా చదివించారు. ఉన్నత చదువులు చదివిన వారంతా ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం ఎంతగానో శ్రమించి విజయాలను సాధించారు. దీంతో వారంతా ఆయా రంగాల్లో విజయం సాధించి జీవనం సాగిస్తున్నారు. ఇందులో ప్రధానంగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టినవారే ఎక్కువుగా ఉండడం విశేషం. దీంతో జిల్లాలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులను కలిగిన గ్రామంగా గుర్తింపును సాధించింది తోలాపి గ్రామం.

గ్రామంలో సుమారు 1050కు పైగా ఇళ్లు ఉండగా, ఇందులో సుమారు 3,742 మంది జనాభా నివశిస్తున్నారు. ఇందులో పురుషులు 1890 మంది, స్త్రీలు 1852 మంది ఉన్నారు. గ్రామంలో సుమారు 85 శాతంకు పైగా జనాభా అక్షరాస్యులే. దీంతో గ్రామానికి చెందిన ఎంతో మంది పలు విభాగాల్లో ఉద్యోగాలను సాధించి స్థిరపడ్డారు. ఇందులో ప్రధానంగా 280 మందికి పైగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం విశేషం. గ్రామంలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన వారిలో ఎస్‌జిటిలు-130, స్కూల్ అసిస్టెంట్లు 72, తెలుగు పండిట్లు 22, హిందీ పండిట్లు ఆరుగురు, వ్యాయామ ఉపాధ్యాయులు నలుగురు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనిమిది మంది, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాళ్లు ఇద్దరు, ఆర్ఐఒ ఒక్కరు, యూనియన్ లీడర్స్ ఆరుగురు, జూనియర్ కాలేజీ లెక్చరర్లు ఇద్దరు, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్లు ఇద్దరు, అగ్రికల్చర్ బిఎస్‌సి కాలేజీ ప్రొఫెసర్లు ఒకరు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు ముగ్గురు, మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎనిమిది మంది కెజిబివి ప్రిన్సిపాళు ఇద్దరు, బిసి వెల్ఫేర్ ప్రిన్సిపాళ్లు నలుగురు, నవోదయ కాలేజీ లెక్చరర్ ఒకరు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తిని గౌరవంగా భావిస్తూ



గ్రామానికి చెందిన యువత, విద్యావంతులు ఉపాధ్యాయ వృత్తిని ఎంతో గౌరవంగా భావిస్తారు. దీంతో ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించేందుకు ఎంతగానో శ్రమిస్తూ విజయాన్ని సాధిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కువ మంది ఉపాధ్యాయులను కలిగిన గ్రామంగా గుర్తింపును పొందింది. గ్రామానికి చెందిన ఉపాధ్యాయులంతా తాము పనిచేసే పాఠశాలలో విద్యార్థులకు ఉన్నత బోధనను అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తుంటాం. రాష్ట్రంలోనే మా గ్రామానికి గురువుల గ్రామంగా గుర్తింపు పొందడం ఎంతో గౌరవంగా భావిస్తాం.

- పొన్నాడ వెంకట నాగేంద్ర, ఉపాధ్యాయుడు, తోలాపి

మనసు పెడితే ఇలా...

ప్రజాశక్తి- మెళియాపుట్టి

అభివృద్ధి అంటే గుర్తుకొచ్చేది ఆ పాఠశాల. అదే చాపర ప్రాథమిక పాఠశాల-1. నాణ్యమైన విద్యను అందించడమే కాదు పాఠశాలలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి నాందని నమ్మారో ఏమో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి. పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయంగా పనిచేశారు. ఏదో ప్రభుత్వం ఇస్తున్న జీతం తీసుకుని నాలుగు పాఠాలు బోధించి రోజు ముగించాలనే ఆలోచన ఆయనకు లేదు. పాఠశాలను జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే ఆలోచన ఆయనకు కలిగింది. తన కల సాకారం చేసుకునే దిశగా పనిచే శారు... సాధించారు... అది ప్రభుత్వ పాఠశాల అక్కడ చదివేది కేవలం నిరుపేద, మధ్యతరగతికి చెందిన కుటుంబాల విద్యార్థులు మాత్రమే. అయినా ఆ పాఠశాలలో అడుగు పెడితే ఏదో తెలియని అనుభూతి ఒక కార్పొరేట్ పాఠశాలలో చదువుకునే విధంగా ఉంటుంది వాతావరణం.

తమవంతుగా రూ.3 లక్షలు ఖర్చు


అందంగా తీర్చిదిద్దిన తరగతి గది

పాఠశాలను బాగు చేయాలనే తపనతో, దృఢ్ఢంతో ఉన్న ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి తమవంతుగా రూ.3 లక్షలు వెచ్చించి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శవంతమైన పాఠశాలగా తయారు చేశారు. తమకు తెలిసిన స్నేహితుల ద్వారా కొంత సొమ్మును సేకరించి పాఠశాలకు అవసరమైన సామగ్రి, క్రీడా వస్తువులు క్రీడాస్థలం, మరుగుదొడ్ల నిర్మాణం లాంటి ఏర్పాట్లు చేశారు. నేడు, రేపు ఆయన పేరు చెబితే సంతోషంగా పిల్లలు బడికి వెళ్లి చదువుకునే పరిస్థితి. ఆ పాఠశాలను చూడగానే మారాం చేయకుండా చదువుకోవాలని తపన ప్రతి విద్యార్థికి కలిగేలా చేశారాయన. ఆయన శ్రద్ధపై ఆకర్షితులై చాలామంది పిల్లలను పాఠశాలలో చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకొచ్చారు. పాఠశాల సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా విద్యార్థులనూ ప్రతిభావంతులుగా తయారు చేశారు ఆయన. నవోదయలోనూ.. ఫలితాలలో అతని విద్యార్థులే బెస్ట్. ఇటువంటి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉండడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య, సద్గుణాలు కలిగే అవకాశాలు ఎన్నో ఉన్నాయి ఇలాంటి ఉపాధ్యాయులు సమాజానికే ఆదర్శమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

స్ఫూర్తి ప్రదాత డాక్టర్ సర్వేపల్లి

(మొదటిపేజీ తరువాయి)

వీరాస్వామి, సీతమ్మ దంపతులకు సెప్టెంబర్ 5, 1888న రాధాకృష్ణన్ జన్మించారు. అతి సాధారణ బ్రాహ్మణ కుటుంబం. తండ్రి ఓ జమిందారు వద్ద చిన్న ఉద్యోగం. తిరుత్తణిలోని ప్రైమరీ బోర్డు హైస్కూల్‌లో 1893లో ప్రాథమిక విద్య ప్రారంభమయ్యింది. చదువుంటే ప్రాణంగా భావించిన రాధాకృష్ణన్ ఎన్నికష్టాలు ఎదురైనా చదువుపట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శించలేదు. పేద కుటుంబం కావడం వలన విద్యాభ్యాసం చాలావరకు ఉపకారవేతనాలపైనే కొనసాగింది. ప్రాథమిక విద్య ముగియగానే తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ స్కూల్‌లో ఉన్నతవిద్య కొనసాగింది. అనంతరం మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసారు. 21 సంవత్సరాల వయస్సులోనే మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో వేదాంత శాఖలో అసిస్టెంట్ లెక్చరర్‌గా పనిచేశారు. ఆ సమయంలోనే ఆయన భారతీయ తత్త్వశాస్త్రాలపై ఎన్నో రచనలు చేసారు. ఆయా రచనలు ఎందరినో ప్రభావితం చేసాయి. తత్త్వశాస్త్రంలో ఆయన ప్రతిభను గుర్తించిన మైసూరు విశ్వవిద్యాలయంవారు తమ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా నియమించారు. విద్యార్థులు ఆయన బోధనను ఎంతో శ్రద్ధతో వినేవారట. తర్వాత రవీంద్రనాథ్ ఠాగూర్ కోరిక మేరకు కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవిని చేపట్టాలని నిశ్చయించుకొన్నారు. తమ అధ్యాపకునికి వీడ్కోలు చెప్పడానికి వచ్చిన విద్యార్థులు రైల్వేస్టేషన్ దాకా రాధాకృష్ణన్‌ను జట్కాబండిపై ఎక్కించుకొని స్వయంగా బండిని లాక్కొని వెళ్లిన సంఘటన విద్యార్థులకు తమ గురువు రాధాకృష్ణన్‌పై గల ప్రేమ, గౌరవాన్ని తెలియజేస్తుంది. కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా ఉన్నప్పుడు 'భారతీయ తత్త్వశాస్త్రం' అనే గ్రంథాన్ని రచించారు. ఇది అనేకమంది విదేశీ పండితుల ప్రశంసలు పొందింది. "మీరు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ తీసుకుంటే మీకు మరింత గొప్ప పేరొచ్చేది" అని ఒక మిత్రుడు అంటే, బదులుగా డాక్టర్ సర్వేపల్లి "నేను ఆక్సఫర్డ్‌కు వెళ్తితే అధ్యాపకుడిగానే వెళతాను, విద్యార్థిగా వెళ్లను" అని అన్నారు. అంతటి దేశభక్తి, స్వదేశీ విశ్వవిద్యాలయాల పట్ల అంత గౌరవం, ఆత్మాభిమానం. అలా అన్న ఆరేళ్ల తర్వాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వారి ఆహ్వానంపై తత్వ శాస్త్రంపై ఉపన్యాసాలిచ్చేందుకు వెళ్ళారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా దేశాలలో ఉపన్యాసాలిచ్చి మాతృదేశానికి పేరుతెచ్చారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా 1931 నుంచి 1936 వరకూ పనిచేశారు. 1939లో పండిట్ మదన్ మోహన్ మాలవ్య కోరిక మేరకు బనారస్ హిందూ యూనివర్సిటీ ఛాన్సలర్‌గా 1948 సంవత్సరం జనవరి వరకూ పనిచేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత డాక్టర్ సర్వేపల్లి యునెస్కో ప్రతినిధిగా 1952 వరకూ పనిచేశారు. 1952లో భారతదేశ ప్రథమ ఉపరాష్ట్రపతిగా, తర్వాత దేశ రెండవ రాష్ట్రపతిగా 1962 నుంచి 1967 వరకూ పనిచేసి మంచి రాజనీతిజ్ఞుడిగా పేరుపొందారు.

1962 సంవత్సరంలో కొందరు మిత్రులు డాక్టర్ సర్వేపల్లి పుట్టినరోజు జరపడానికి ఆయన దగ్గరకు వచ్చినపుడు ఆయన దానిని సున్నితంగా తిరస్కరిస్తూ 'నా పుట్టిన రోజు వేరుగా జరిపే బదులు దానిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపితే నేను ఎంతో గర్విస్తానని' చెప్పి ఉపాధ్యాయ వృత్తిపట్ల తన ప్రేమను చాటారు. 1962 నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి జన్మదినాన్ని ప్రభుత్వం అధికారికంగా భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 'గురుపూజోత్సవం' పేరుతో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం సంప్రదాయంగా మారింది.

భారతీయ తత్త్వశాస్త్రాన్ని ఆంగ్లంలో విదేశాలకు పరిచయం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి. పుస్తకాలు కొనే ఖర్చు భరించలేక, ఉచితంగా లభించిన పుస్తకాలకు అనువుగా డిగ్రీలో తత్వ శాస్త్రాన్ని ఎంచుకొన్న ఆయన, అందులోనే అంతర్జాతీయ ఖ్యాతి పొందే రచనలు చేయడం విశేషం. కేవలం 20 ఏళ్ల వయసులో ఎం.ఎ డిగ్రీ కోసం ఆయన రాసిన పరిశోధనాత్మక వ్యాసం 'ది ఎథిక్స్ ఆఫ్ ద వేదాంత అండ్ ఇట్స్ మెటాఫిజికల్ ప్రిసపోజిషన్స్' పుస్తకంగా వెలువడింది. మైసూరు విశ్వవిద్యాలయంలో ఉండగా తొలిపుస్తకం 'ద ఫిలసఫీ ఆఫ్ రవీంద్రనాథ్ ఠాగూర్' రాశారు. దేశీయ, అంతర్జాతీయ పత్రికలల్లో ఎన్నో వ్యాసాలు రాశారు. ఉపనిషత్తులు, భగవద్గీత వంటి భారతీయ వేదాంత, తత్వగ్రంథాల సారాంశాన్ని ఆంగ్లంలో పరిచయం చేస్తూ రచనలు చేశారు. ఆయన రాసిన 'ద రీజిన్ ఆఫ్ రెలీజియన్ ఇన్ కాంటెంపరరీ ఫిలాసఫీ', 'యాన్ ఐడియలిస్టిక్ వ్యూ ఆఫ్ లైఫ్', ది ఫిలాసఫీ ఆఫ్ ఉపనిషద్స్', 'ఈస్టర్న్ రెలీజియన్ అండ్ వెస్టర్న్ థాట్స్', ' ద ధమ్మపద', 'రికవరీ ఆఫ్ ఫైత్' పుస్తకాలు అంతర్జాతీయంగా పేరొందాయి. మనదేశ అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న'తో సహా ప్రతిష్టాత్మకమైన 'నైట్‌హుడ్', 'ఆర్డర్ ఆఫ్ మెరిట్', 'జర్మన్ పీస్‌ప్రైజ్', 'టెంపుల్టన్ ప్రైజ్' వంటి అవార్డులు ఎన్నో అందుకున్నారు. బహుమతిగా వచ్చే సొమ్మును సైతం విద్యావ్యాప్తికే అందించడం విశేషం. అలా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో డాక్టర్ సర్వేపల్లి పేరిట ఉపకారవేతనాన్ని ఇప్పటికీ ఇస్తున్నారు. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు తనకు లభించే వేతనంలో కేవలం రూ.2500 మాత్రమే తీసుకొని మిగిలిన సొమ్మును ప్రధాని విపత్తు నిధికి విరాళమిచ్చేవారు. డాక్టర్ కె.ఎం.మున్షీతో కలిసి 'భారతీయ విద్యాభవన్'ను స్థాపించారు. మానవ జీవితంలో మంచిని పెంచాలని, ఉత్తమ సమాజాన్ని రూపొందించాలని, మతాన్ని సరిగా అర్థం చేసుకోవాలని బోధించారు. మానవుల్లో మమతానురాగాలను పెంచే దిశగా ప్రపంచం కృషిచేయాలన్నారు. అహింసా విధానాన్ని అనుసరించడం ద్వారా ప్రపంచ దేశాలలో శాంతిని పెంచవచ్చునన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కీర్తి వైభవాలకు మరొక తార్కాణం అనన్యసామాన్యమైనది. అనితర సాధ్యమైనది. యావత్ ప్రపంచంలో ఏ శాస్త్రజ్ఞునికీ, ఏ మహామేధావికి, ఏ తత్వవేత్తకు, ఏ రాజనీతిజ్ఞునికీ దక్కని అరుదైన గౌరవం సర్వేపల్లికి దక్కింది. ప్రపంచ దేశాలలో ప్రసిద్ధిచెందిన 152 విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించడం ఆయన ప్రజ్ఞాప్రతిభా విశేషాలకు ప్రతీకలు. రాజ్యసభ అధ్యక్షుడిగా డాక్టర్ సర్వేపల్లి సభను నిర్వహించిన తీరు రాజకీయ నాయకుల మన్ననలను పొందింది. సభామర్యాదలకుగానీ, అధ్యక్షస్థాన గౌరవాలకు ఏమాత్రం భంగం వాటిల్లకుండా సభ్యుల్ని కోపతాపాలకు, ఆవేశపూరిత ప్రవర్తనలకు అవకాశం కల్పించకుండా, హాస్యపు చెణుకులతో మృదువైన మందలింపులతో సభా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది 'పార్లమెంటేరియన్స్' ప్రశంసలు పొందారు. దేశాధ్యక్షునిగా తనదైన ముద్రవేశారు. అవసరమైనప్పుడు ప్రభుత్వ విధానాలను అతి నిశితంగా, తీవ్రంగా విమర్శించడంలో వెనుకాడలేదు. పేరుకుపోతున్న అవినీతిని, జాతీయ వనరుల దుర్వినియోగాన్ని అభిశంసించారు. 1967 లో పదవీ విరమణ చేసి శేష జీవితాన్ని మద్రాసులో గడిపారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1975 ఏప్రిల్ 17న తుదిశ్వాస విడిచారు.

విద్యా, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక క్షేత్రాలలో డాక్టర్ సర్వేపల్లి పోషించిన పాత్ర దేశానికే ఒక చుక్కాని వంటిది. మహా మనీషి, మహోన్నతుడు, మహోపాధ్యాయుని జన్మదినమైన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా పరిగణించడం అత్యంత సమంజసం. అదే ఆయనకు వినమ్రంగా మనం అర్పించే నివాళి.

ఉపాధ్యాయుడు సమాజాన్ని అర్థం చేసుకోవాలి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్లు జాతిని తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు. నేడు మారుతున్న కాలానికి అణుగుణంగా ఉపాధ్యాయలోకం సమాజాన్ని అర్థంచేసుకోవాలి. తదనుగుణంగా తను కూడా చైతన్యం పొందాలి. ఉపాధ్యాయుడంటే ఉత్త పాఠం చెప్పేవాడుకాదు. మార్పునకు అతడొక ప్రయోగశాల. సమాజ మార్పునకు ఉపాధ్యాయుడే కీలకం. అందుకే అతను వేసే ప్రతి అడుగు, ప్రతిచూపు, అతని ఆలోచనలధారలను సమాజం గమనిస్తూ ఉంటుంది. ఆచరించేందుకు ప్రయత్నం చేస్తుంది. ఆధిపత్య భావజాల సంస్కృతి హెచ్చుమీరిన ఈ రోజుల్లో నేడు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే బడుగు బలహీన వర్గాల బాలలకు సమాజం పట్ల ఖచ్చితమైన అభిప్రాయాలు ఉండేట్లు బోధన సాగాలి. మంచి పౌరులుగా ఎదిగేందుకు మనం కృషిచేయాలి. నేటి సామాజిక పరిస్థితులను గమనించి ఉపాధ్యాయ వృత్తిని ప్రేమతో మంచి తీయకపోతే బదులే మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. కేవలం ఉద్యోగవృత్తి మీదనే ప్రేమకాదు పిల్లల మీద, తరగతి గదిమీద, పాఠశాల మీద అట్టడుగున ఉన్న అణగారిన వర్గాలమీద ప్రేమ ఉండాలి. అలా లేకపోతే ఉపాధ్యాయుని ఉనికి కూడా భంగమే. బెత్తం పట్టుకోవడమంటే ఉపాధ్యాయుని అపజయానికి ప్రతీక. నేటి కాలంలో చదువుచెప్పటం అంటే ఒకపొరపైకి మరొక పొరను ఎక్కించడం వంటిది. మన సమాజం ఆర్థిక, సామాజిక అసమానత పొరలతో నిండిఉంది. చదువుంటేనే సమాజాన్ని చైతన్యపరిచేది.

మారుతున్న కాలంతోపాటు ఉపాధ్యాయుడూ మారాలి. అసలు మారుతున్నకాలాన్ని, విధానాలను అంచనా వేయలేనివాడు భూత, భవిష్యత్ కాలాన్ని ఊహించలేడు. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్య అంగడి సరుకుగా మారిన నేటి తరుణంలో విద్యావ్యవస్థలో విచ్ఛిన్నకర ధోరణులు ప్రవేశించాయి. పాఠశాలల్లో గ్రంథాలయాలు, ఆట స్థలాలు, ప్రయోగశాలలు, తరగతి గదులు ఉంటేనే ఉపాధ్యాయుడు తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలుగుతాడు. సరియైన వసతులు కల్పించకుండా విద్యాప్రమాణాల పతనానికి ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరిగాదు. ఇప్పటికే దిగజారిపోయిన విద్యాప్రమాణాలపై ప్రభుత్వాలు దృష్టిపెట్టకపోతే టీచర్లను మొక్కుబడిగా సత్కరించే రోజుగానే ఉపాధ్యాయ దినోత్సవం మిగిలిపోయే ప్రమాదం ఉందని పాలకవర్గాలు గుర్తుంచుకోవాలి.



డ్రాపౌట్స్ నివారణకు ప్రత్యేక కార్యాచరణ

- రేపట్నుంచి స్పెషల్ డ్రైవ్
- పిఎంశ్రీ, మన బడి - మన భవిష్యత్ ద్వారా మౌలిక వసతులు
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపునకు చర్యలు
- డిఇఒ డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్స్‌కు సంబంధించి ఈ నెల 6 నుంచి ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష ఎపిసి డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య చెప్పారు. 2024-25 విద్యా సంవత్సరానికి శతశాతం బడిబయట పిల్లలు బడిలో ఉండాలనే ప్రతిష్టాత్మక లక్ష్యంతో వంద రోజుల కార్యక్రమం ద్వారా సమాయత్తమవుతున్నామని తెలిపారు. పిఎంశ్రీ, మన-బనభవిష్యత్ ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో విద్యార్థుల సంఖ్య, సెక్షన్ల కనుగుణంగా ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేశామన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి' తీసుకొచ్చిన 'ప్రత్యేక సంచిక' ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, విద్యారంగ పరంగా చేస్తున్న కృషిని వివరించారు.

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

? జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రదేశాలు ఎలా ఉన్నాయి?

జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆశించినంతగా పెరగలేదు. 2023-24 అన్ని తరగతులకు కలిపి 2,84,176 మంది విద్యార్థులు నమోదయ్యారు. 2024-25 విద్యా సంవత్సరంలో 2,76,764 మంది అయ్యారు. మొత్తం మీద 7,412 మంది తగ్గారు. పదో తరగతిలో ఈ సారి 863 మంది తగ్గారు.

? విద్యార్థుల డ్రాపౌట్స్‌కు కారణాలు ఏమిటని భావిస్తున్నారు? వాటి నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టారు?

విద్యార్థుల డ్రాపౌట్స్‌పై ఈ నెల ఆరో తేదీ నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం. డ్రాపౌట్స్ జాబితా ఆధారంగా పిల్లలు ఎవరెవరు ఎక్కడ ఉన్నారనే అంశాలను గుర్తించనున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులు వలస వెళ్లిపోవడమే, లేక ఉద్యోగాలు, ఉపాధి పనులపై వేరేచోట చేరడమో జరిగి ఉంటుంది. వారంతా ఎక్కడో ఒకచోట నమోదయ్యేలా చూస్తున్నాం.

? పని సర్దుబాటులో కొన్నిచోట్ల ఇబ్బందులు తలెత్తాయన్న విమర్శలు వస్తున్నాయి?

పాఠశాలల్లో పని సర్దుబాటు అంతా ఉన్నతాధికారుల పర్యవేక్షణ, ఆన్‌లైన్‌లోనే జరిగింది. జిల్లాలో సుమారు 1300 మంది ఉపాధ్యాయులు అదనంగా ఉన్నాయి. విద్యార్థులు, సెక్షన్ల ఆధారంగా సర్దుబాటు చేశాం. మెడికల్ సెలవు, ఉద్యోగ విరమణ తప్ప ఉన్న చోట కూడా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

? మన బడి - మన భవిష్యత్ పథకం ద్వారా ఇప్పటివరకు ఎన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించారు? రాబోయే రోజుల్లో ఎన్ని స్కూళ్లల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు?

మన బడి - మన భవిష్యత్ పథకం ద్వారా మొదటి విడతలో 958 పాఠశాలల్లో రూ.246.73 కోట్లతో మౌలిక వసతులు కల్పించాం. రెండో విడతలో 1054 పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.445.30 కోట్లతో ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. వాటిలో కొన్ని పనులను ఇప్పటికే ప్రారంభించాం.

? జిల్లాలో విద్యారంగ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం ఏమైనా నిధులు మంజూరు చేస్తోందా?

పిఎం జన్మాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం పివిటిజి (ప్రయివేటు వలర్నబుల్ (గ్రూప్) కుటుంబాల పిల్లల కోసం రెండు చోట్ల వసతిగృహాల ఏర్పాటుకు రూ.4.6 కోట్లు కేటాయించింది. హిరమండలం, పాతపట్నం ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నాం. ఒక్కో వసతి గృహంలో 50 మంది చొప్పున ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రవేశం కల్పించనున్నాం.

? జిల్లాలో మధ్యాహ్న భోజనం, సిఎం పోషణ అమలు పరిస్థితి ఎలా ఉంది?

జిల్లాలో 2,561 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. మొత్తం 1,54,380 విద్యార్థులు భోజనం చేస్తున్నారు. రోజుకు సరాసరి 98 శాతం మంది ఆహారం తీసుకుంటున్నారు.

? సమస్యల పరిష్కారానికి మీ దగ్గరకొస్తున్న ఉపాధ్యాయులు, సంఘాలకు మీరు ఎటువంటి భరోసా ఇస్తున్నారు?

ఉపాధ్యాయులు సాధారణంగా సర్వీస్ రిజిస్ట్రర్ (ఎస్ఆర్), ఇంక్రిమెంట్లు, పాసుపోర్టు అప్లికేషన్లు వంటి సమస్యలపై వస్తారు. మా పరిధిలోని అంశాలను పరిష్కరిస్తున్నాం. ఇతర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నాం. జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

మాతృభాషపై ఆసక్తి చూపాలి



ప్రస్తుత నూతన విద్యా విధానం సరికాదు. పాత విధానమే కొనసాగించాలి. ప్రస్తుతం తీసుకొస్తున్న చట్టాల కారణంగా విద్యార్థులో క్రమ శిక్షణ కొరవడుతోంది. గురువులపై విద్యార్థుల్లో శ్రద్ధాసక్తులు ఉంటేనే మెరుగైన సమాజం సాధ్యమౌతుంది. మాతృభాష ద్వారానే బోధన చేయడం ద్వారా ఉన్నత విద్యను అందించగలం. పొరుగు భాషలపై ఆసక్తి ఉన్నా మాతృభాషను నిర్లక్ష్యం చేయడం తగదు. గత ప్రభుత్వం తమ విధానాల ద్వారా ఉపాధ్యాయుల తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేశారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలు అప్పగించే వారు. దీనివల్ల విద్యార్థులకు అందించే విద్యా బోధన అంతంత మాత్రమే అవుతుంది.

- కె.పద్మావతి,
రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్

బోధనేతర పనులు అప్పగించవద్దు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్



ఉపాధ్యాయ వృత్తి సేవాభావంతో కూడినది. కాలక్రమంలో అన్ని వృత్తుల్లానే ఇది ఒక వృత్తిగా మారింది. ప్రభుత్వాలు ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం పెంచాలి. బోధన అభ్యసనాన్ని ప్రేరేపించేదిగా తర్ఫీదుగా ఉండాలి. మార్కుల కోసం, ర్యాంకుల కోసం తర్ఫీదు ఇచ్చే విధంగా బోధన ఉండకూడదు. అది నేడు కొరవడుతోంది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం ఉపాధ్యాయులపై బోధన కాకుండా ఊపిరిసలపని విధంగా బోధనేతర కార్యక్రమాలు రుద్దుతోంది. ఉపాధ్యాయులను తరగతికి పరిమితం చేయాలి. ప్రస్తుతం తీసుకొస్తున్న యాప్‌లు తగ్గించాలి. ఉపాధ్యాయులను సమాజం గుర్తించే విధంగా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలి. ఉత్తమ ఉపాధ్యాయుడు కోసం దరఖాస్తు పెట్టుకునే విధానం సరికాదు.

- బలివాడ ధనుంజయరావు,
రాష్ట్ర అధ్యక్షులు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం

నూతన విధానంతో ప్రభుత్వ విద్య నిర్వీర్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ రంగంలో విద్యను నిర్వీర్యం చేయడానికి చాలా శక్తులు పనిచేస్తున్నాయి. నెపం ఉపాధ్యాయులపై నెట్టేసి నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మరోవైపు ఉపాధ్యాయుల పాత్రను ప్రశ్నించే తత్వాన్ని సమాజంలో విషపు ప్రచారాన్ని చేస్తూ పాఠశాలలో భౌతిక వసతులతో పాటు ఉపాధ్యాయుల సంఖ్య, శాస్త్రీయమైన కర్యాలం, శాస్త్రీయమైన బోధన, అభ్యసన,



మూల్యాంకన విధానాలు అమలు పరిచే పరిస్థితులు కల్పించకుండా అశాస్త్రీయ బోధనను విద్యారంగంలోకి చొరబడే పరిస్థితికి తలుపులు తెరుస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో చదవుతున్న విద్యార్థులు ఏ మీడియంలో చదువుతున్నారో చెప్పలేని పరిస్థితి ఉంది. దీనికితోడు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి శాస్త్రీయంగా లేదు. సర్ధుబాటు పేరుతో ఉన్న ప్రభుత్వ స్కూళ్లను మూసివేసే విధానాలు అమలు చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలో కనీసం తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. కానీ ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలల్లో బోధన ఎలా సాధ్యమవుతుంది.

- ఎల్.బాబూరావు,
జిల్లా అధ్యక్షులు, యుటిఎఫ్

సంస్కరణలతో విద్యావ్యవస్థకు నష్టం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సంస్కరణ మంచి కోసం అమలు చేయాలి. ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాల ఆకర్షించడం కోసం. ఉపాధ్యాయుల సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్య అందించదానికి కృషి జరగాలి. దీనికి భిన్నంగా పాఠశాల సంఖ్య కుదింపు, ఉపాధ్యాయుల సంఖ్య తగ్గింపు, ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని పెంచడం ద్వారా విద్యా రంగంలో సంస్కరణలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. దీనికోసం గత ప్రభుత్వం జిఒ 117 తీసుకొచ్చింది. దీనిపై ఉపాధ్యాయుల్లో, ప్రజల్లో, విద్యార్థుల్లో వ్యతిరేకత ఉన్నా పాలసీ పేరుతో అమలు చేస్తుంది. దీని పర్యవసానంగా సుమారు 25 వేల ఉపాధ్యాయ పోస్టులు కనుమరుగయ్యాయి. 4,600 పైగా ప్రాథమిక పాఠశాలలు విలీనానికి గురయ్యాయి. 14, 200 ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. 2, 200 పాఠశాలల్లో 98 లోపు ఎన్రోల్మెంట్ ఉన్న ప్రీ హైస్కూళ్లలో విద్యార్థులు సక్రమంగా ఎన్రోల్మెంట్ కాలేదు. 505 హైస్కూళ్లలోనూ పిల్లల సంఖ్య తగ్గింది. ఇదే విధానాల అమలైతే భవిష్యత్‌లో చాలా ప్రాథమిక పాఠశాలలు కనుమరుగవుతాయి. గత సంవత్సరం మూడున్నర లక్షల



మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలను వదిలి బయటకు వెళ్లినట్లుగా గణాంకాలు చెప్తున్నాయి. ఉపాధ్యాయులపై పనిఒత్తిడిని తగ్గించాలి. సంస్కరణలో నష్టాన్ని అంచనా వేసి మరింత లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

- బి.శ్రీరామ్మూర్తి,
జిల్లా ప్రధాన కార్యదర్శి, యుటిఎఫ్

ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి



ప్రభుత్వ విద్యారంగంలో అమలవుతున్న నూతన విద్యా విధానం పోకడల వల్ల మాతృభాష కనుమరుగవుతుంది. దీనిని కాపాడుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉంది. ఆంగ్ల మాద్యమంలో బోధన ఉండాలనే ప్రభుత్వ నిబంధనని సవరించాలి. ఆంగ్ల మాద్యమంలో చదువు అవసరమే... కానీ, విద్యార్థి ఉద్దేశంపై చదువుని మాద్యమాన్ని కేటాయించాలే గానీ, బలవంతంగా మాద్యమాన్ని రుద్దకూడదు. ఇతర రాష్ట్రాల్లో మాతృభాషలో బోధనకు, మాట్లాడడానికి ఆవకాశం ఇచ్చినప్పుడు మన రాష్ట్రంలో ఎందుకు అమలు చేయకూడదు. ప్రభుత్వం జారీ చేసిన జిఒల వల్ల అసమానతలు పెరుగుతున్నాయి. విద్యార్థి, ఉపాధ్యాయుడు నిష్పత్తి ప్రకారం ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి.

- తమ్మినేని వైకుంఠరావు,
యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి, టెక్కలి

ఉపాధ్యాయులపై గౌరవభావం పెరగాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్





ఉపాధ్యాయులకు సమాజంలో ఉన్నత స్థానం ఉంది. దానిని పాలకులు సముచిత స్థానం కల్పించడం ద్వారా సమాజంపై బాద్యత పెంచాలి. నాటి ఉపాధ్యాయులకు నేటి ఉపాధ్యాయులకు మారుతున్న పరిస్థితుల్లో కొంత తేడా ఉంది. విద్యార్థుల్లో క్రమశిక్షణ కొరవడడానికి ప్రస్తుతం తీసుకొస్తున్న చట్టాలే కారణం. కఠిన చట్టాలను ఆసరా చేసుకుని కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. దీంతో విద్యార్థులను క్రమశిక్షణ పెట్టడంలో ఉపాధ్యాయులు విఫలమవుతున్నారు. కేవలం బోధనకే పరిమితమవుతున్నారు. దీనిపై పున:సమీక్షించు కోవాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పిఆర్‌సిని అమలు చేయాలి. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమకు అవార్డులు ఇవ్వండని దరఖాస్తు చేసుకోవడం అనే నిర్ణయాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం.

- పిసిని వసంతరావు, రాష్ట్ర కార్యదర్శి, ఎస్ఎల్‌టిఎ


ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
మూల వెంకటరావు
ఉపాధ్యాయులు
ఎం.పి.పి. స్కూల్, బట్టి గొల్లూరు,
సోంపేట మండలం.


ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
లఖినాన ఢిల్లేశ్వరరావు
ఎల్.ఎఫ్.ఎల్., హెచ్.ఎం,
ఎం.పి.పి. స్కూల్,
పద్మనాభపురం కాలనీ, పలాసమండలం.
గురువెల్లి పద్మ
జీవ శాస్త్ర ఉపాధ్యాయురాలు
జెడ్.పి.హెచ్. స్కూల్
బ్రాహ్మణతర్లా, పలాస మండలం.



ఉపాధ్యాయ
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ ఐక్య
ఉపాధ్యాయ ఫెడరేషన్
UTF
వజ్రపుకొత్తూరు మండలం.


ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఇంగుడు లక్ష్మీనారాయణ
Rtd.టీచర్,
మండల ప్రత్యేక ఆహ్వానితులు,
సోంపేట మండలం.


ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
కలం
గళం
క్రియేషన్స్...
నగిరి కరుణాకర్
స్కూల్ అసిస్టెంట్, ఇంగ్లీష్
జెడ్.పి.హెచ్ స్కూల్, సొండిపూడి
మందస మండలం.
బోకర దుర్యోధన
స్కూల్ అసిస్టెంట్, బయాలజీ
జెడ్.పి.హెచ్ స్కూల్, డోకులపాడు
వజ్రపుకొత్తూరు మండలం.



ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
వజ్రపుకొత్తూరు
మండల ఉపాధ్యాయులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
బి. వెంకటరమణ
ఎం.ఇ.ఓ-2
వజ్రపుకొత్తూరు మండలం.


ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ప్రశాంత్
ఉపాధ్యాయులు
సుభాష్
ఉపాధ్యాయులు
ఎం.పి.పి స్కూల్
కొర్లాయిపేట, సోంపేట మండలం.


ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
యల్. కామేశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు
పాఠశాల సిబ్బంది,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సోంపేట


ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
సాహుకారి గోవిందరావు
సెకండరీ గ్రేడ్ టీచర్,
M.P.P స్కూల్, తెలుగు,
బ్రాహ్మణ కొర్లాం, సోంపేట మండలం.



ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
బేరి అప్పారావు
Rtd ఉపాధ్యాయులు , కాశీబుగ్గ
తెంబూరి రమ
హిందీ ఉపాధ్యాయురాలు,
ఎం.పి.యు.పి స్కూల్, ఈదురుపల్లి,
పలాస మండలం.


ఉపాధ్యాయ మిత్రులకు,
తోటి ఉపాధ్యాయులకు,
శ్రేయోభిలాషులకు,
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
డి. దాశరథి
ప్రధానోపాధ్యాయులు,
ఉపాధ్యాయులు, పాఠశాల
అభివృద్ధి కమిటీ మరియు సిబ్బంది
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలాస.


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పలాస మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
సాప మన్మధరావు
స్కూల్ అసిస్టెంట్
జెడ్.పి.హెచ్ స్కూల్,
చిన బడాం, పలాస మండలం.


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
యాగాటి చిన్నం నాయుడు
MA., B.Ed, ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రుల కమిటీ
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కాశీబుగ్గ, పలాస మండలం.


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ హరిపురం అభివృద్ధికి
అహర్నిశలు శ్రమిస్తూ అకుంఠిత దీక్షతో పని చేస్తున్న
ఉపాధ్యాయునీ ఉపాధ్యాయుల అందరికీ,
పాఠశాల పేరెంట్స్ కమిటీకి పాఠశాల
అభివృద్ధి కమిటీకి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
గవర ఉమారాజ్
ప్రధానోపాధ్యాయులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్
హరిపురం, మందస మండలం.


ఉపాధ్యాయ
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు
జి. ధర్మారావు
ప్రధానోపాధ్యాయులు,
మరియు ఉపాధ్యాయులు,
పాఠశాల సిబ్బంది
జెడ్.పి.హెచ్ స్కూల్,
ఇసకలపాలెం, సోంపేట మండలం


మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత
పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు
మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
బల్ల చిట్టిబాబు
యు.టి.ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్,
స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్
ZPH స్కూల్, హుకుంపేట,
వజ్రపుకొత్తూరు మండలం
మెట్ట. మోహన్‌రావు
మండల యు.టి.ఎఫ్ వ్యవస్థాపక సభ్యులు
స్కూల్ అసిస్టెంట్ సోషల్
ZPH స్కూల్, హుకుంపేట,
వజ్రపుకొత్తూరు మండలం

విద్యారంగ నిర్వీర్యానికి కుట్ర



ఆందోళన చేస్తున్న యుటిఎఫ్ నాయకులు (ఫైల్)

ప్రజాశక్తి- టెక్కలి

ప్రభుత్వాలు విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్నా... తన బాధ్యతల నుంచి తప్పుకుంటుంది. ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు చేసుకున్న ఒప్పందాలని ఒకొక్కటిగా అమలు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిధంగా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జిఒలు, నిర్ణయాలను పరిశీలిస్తే... భవిష్యత్ తరాల వారికి ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మిగులుతుందనే వాదనని ఉపాధ్యాయ సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. గడచిన ప్రభుత్వ హయాంలో చేసిన హామీలు, జారీ చేసిన జిఒలు అమలుపై చూపిన శ్రద్ధ వల్ల విద్యారంగం నిర్వీర్యం అవుతుందనే వాదన వినిపిస్తుంది. నూతన విద్యాహక్కు చట్టం అమలు పేరుతో జిఒ 117 గత ప్రభుత్వం తీసుకొచ్చింది. దీని ప్రభావంతో ఉన్నత పాఠశాలలకు సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసింది. దీంతో 3,4,5 తరగతులు సమీప ఉన్నత పాఠశాలల్లోకి తరలించారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు లేకపోవడంతో మూతబడే దిశలోకి చేరుకున్నాయి. ఆ భవనాలు శిథిలావస్థలోకి చేరుకుంటున్నాయి.

మిగిలిపోయిన ఉపాధ్యాయులు

ప్రభుత్వ జారీ చేసిన అసంబద్ధ జిఒ వల్ల ప్రాథమిక విద్యారంగం నిర్వీర్యమై పాఠశాలలు మూతబడే స్థితికి చేరుకున్నాయి. దీంతో ఆయా పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు మిగులు సిబ్బందిగా మిగిలిపోయారు. దీంతో ఒకొక్క మండలాల్లో సుమారు 30 నుంచి 40 వరకు ఉపాధ్యాయులు మిగులు సిబ్బందిగా ఉండిపోయారు. ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియని చేపట్టింది. ప్రభుత్వం తీసుకున్న అసమాన నిర్ణయాలతో ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ గుదిబండగా మారింది.

ఖాళీగా ఉన్నత పాఠశాలలు

ప్రాథమిక విద్యారంగం నిర్వీర్యం కావడంతో ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు కరువయ్యారు. ఒకప్పుడు గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలకు సమీపంలోని ప్రాథమిక పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కానీ, ప్రస్తుతం ఆ పరిస్థితులు కానరావడం లేదు. ప్రాథమిక పాఠశాలలు మూతపడడం, ప్రభుత్వ పథకాలు ప్రతిఒక్కరికీ అందకపోవడం వంటి ప్రభుత్వ నిర్ణయాలతో ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలకు విద్యార్థులు తరలిపోతున్నారు. దీంతో ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు కరువయ్యారు. చాలా వరకు పాఠశాలల్లో విద్యార్థులు లేకపోవడంతో ఉపాధ్యాయుల సంఖ్య తగ్గడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగాన్ని కాపాడుకునే యత్నాలు చేపడితే మంచిదనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తపరుస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి



ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే క్రమంలో భాగంగా గ్రామాల్లోని విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. ప్రభుత్వాలు జారీ చేసిన అసంబద్ధ జిఒల వల్ల ప్రభుత్వ విద్యారంగం నాశనం అయింది. ప్రత్యామ్నాయ విద్యావిధానాన్ని రూపొందించి ప్రతిఒక్కరికీ ఉచితంగా విద్య అందించేందుకు కృషి చేయాలి. పాఠశాల విద్యలో రోజుకొక కొత్త ప్రయోగాలు చేపట్టడంతో విద్యారంగం కుంటుబడుతుంది. హిమాచల్ ప్రదేశ్ మాదిరిగానే మన రాష్ట్రంలోనూ కామన్ స్కూల్ విధానం అమలు చేయాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలకూ ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులను నియమించాలి. ప్రాథమిక పాఠశాలలు బలహీనపడితే ఆ ప్రభావం ఉన్నత పాఠశాలలపై పడుతుంది. ఒకప్పుడు ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులకు భంగం కలుగుతుంది. ఈ విషయాన్ని భావి ఉపాధ్యాయులు పోరాటలవైపు తమ దృష్టిసారించాలి.

- పాలవలస ధర్మారావు,
యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

ఉత్తమ ఉపాధ్యాయుడు మోహనరావు

ప్రజాశక్తి- సోంపేట



నగిరి మోహనరావు,
జై భీమ్‌సేన సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షుడు

ఉపాధ్యాయుడిగా కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా సమాజసేవలో సైతం భాగస్వాములవుతూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు సోంపేటకు చెందిన నగిరి మోహన్‌రావు మాస్టారు. ఈయన 1998లో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆయన మండలంలో రామయ్యపట్నం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా సేవలందిస్తున్నారు. పేదలకు అండగా, పేద విద్యార్థులకు తోడుగా ముందుకు వెళ్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే తన పుట్టినరోజున ఏటా విద్యార్థులకు విద్యా పరికరాలు పంపిణీ చేసి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారు. జై భీమ్‌సేన శ్రీకాకుళం అనే స్వచ్ఛంద సేవాసంస్థను ఏర్పాటు చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సంస్థకు ప్రస్తుతం ఆయన వ్యవస్థాపక అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. దళితులకు ఏ విధమైన సమస్య ఎదురైనా, అన్యాయానికి గురైనా నేనున్నానంటూ ముందుండే వ్యక్తి. తమ ప్రాంతంలో అట్రాసిటీ కేసులపై పోరాడి బాధితుల పక్షాన నిలిచిన వ్యక్తి డాక్టర్ నగిరి మోహనరావు. ప్రతిఒక్కరి ఇంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ఉండాలనే ఉద్దేశంతో ప్రతి ఇంట అంబేద్కర్ చిత్రపటాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తూ బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడిగా సేవలందిస్తున్నారు. ఈయన సేవా కార్యక్రమాలు చూసి హైదరాబాద్‌కు చెందిన హోలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీ సంస్థ డాక్టరేట్ ప్రదానం చేసింది.

సిపిఎస్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి- సోంపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యారంగ పతనానికి కారణమైన 117 జిఒను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎపిటిఎఫ్ సోంపేట మండలశాఖ అధ్యక్షుడు ఎ.ఢిల్లీరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సహజ న్యాయానికి విరుద్ధంగా అమలు జరుగుతున్న సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. 12వ వేతన స్థిరీకరణ సంఘాన్ని ఏర్పాటు చేసి మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యా వ్యవస్థలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను సమాంతరంగా కొనసాగించి, ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు చేపట్టాలన్నారు.



ఢిల్లీరావు

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

టెక్కలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి విలియం



ప్రజాశక్తి- టెక్కలి

విద్యా హక్కు చట్టాన్ని ప్రతి ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత ప్రధానోపాధ్యాయులపై ఉందని టెక్కలి డివిజన్ ఉపవిద్య శాఖ అధికారి పి.విలియం అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యాహక్కు చట్టం ద్వారా బోధన జరగాలన్నారు. ప్రతినెలా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న పాఠశాల సముదాయాల్ని వినియోగించుకొని వాటిద్వారా నేర్చుకున్న కొత్త కొత్త అంశాలను తరగతి గదిలో ప్రదర్శించాలన్నారు. మెలకువలతో కూడిన విద్యా బోధనకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. మారుతున్న పరీక్షల విధానాన్ని ఉపాధ్యాయులు అవగాహన చేసుకొని తద్వారా విద్యార్థులను తయారు చేయాలన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో టెక్కలి డివిజన్ ముందంజ స్థాయిలో ఉండేందుకు ప్రతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహకరించాలన్నారు. స్టడీ అవర్స్ ఏర్పాటుతోపాటు విద్యార్థుల పిల్లలకు వెళ్లి పరిశీలించాలన్నారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో టెక్కలి డివిజన్ ప్రథమ స్థానంలో ఉండడం గర్వకారణమని, ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులని అభినందించారు. ప్రతి మండల స్థాయిలో ఉన్న విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాల పర్యవేక్షణలో నిబంధనలను పాటించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న పథకాలన్నీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ... వాటిపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనని తప్పకుండా పాటించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి పాఠశాలల్లోనూ క్రీడలకు ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా...

- **బోధనలో కంచిలి ప్రాథమిక పాఠశాల ప్రత్యేక ఒరవడి**
- **ఏటా నవోదయకు ఎంపిక అవుతున్న విద్యార్థులు**

ప్రజాశక్తి- కంచిలి

ప్రభుత్వ పాఠశాలలు అంటే విద్యా బోధన సరిగా ఉండదు, మౌలిక వసతులు అంత అంతే ఉపాధ్యాయుల సైతం విద్యార్థులను పట్టించుకోరు అన్న అపప్రధా నుంచి తమ పిల్లలు కచ్చితంగా కంచిలి ప్రాథమిక పాఠశాలలో చదివితే మంచి భవిష్యత్ సొంతమవుతుంది అన్న ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది కంచిలి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలన్నిటిలోకి అత్యధిక మంది విద్యార్థులు 216 మంది చదువుతున్న ఏకైక పాఠశాలగా జిల్లా స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. అంకితభావంతో విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులే కాకుండా పాఠశాల అభివృద్ధికి తమ వంతు చేయూత అందిస్తున్న స్థానికులు, తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించి ముందుండి నడిపిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ గుర్తింపుకు కారణమని హెచ్‌ఎం రెల్ల కామ రాజు తెలిపారు.

తెలుగు ఇంగ్లిషు ఒరియా మాధ్యమాల్లో బోధన చేస్తున్న ఈ పాఠశాలకు కంచిలి మండల కేంద్రంతో పాటు పరిసరాల్లోని బాసుబంచిరి, బలియాపుట్టుగ, చిన్న పాత్రపడ, మఠం కంచిలి, గొల్లకంచిలి గ్రామాల విద్యార్థులే కాకుండా సోంపేట ఇచ్ఛాపురం కమిటీ మండలాల్లోని పలువురు విద్యార్థులు సైతం ఇక్కడ చేరి విద్యాభ్యాసం చేస్తున్నారు. కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా నవోదయ ఒలింపియాడ్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం ఈ పాఠశాల ప్రత్యేకత. 2018 నుంచి ఏటా ఇద్దరి నుంచి ముగ్గురు విద్యార్థులు నవోదయకు ఎంపిక అవ్వడం ఇక్కడి ఉపాధ్యాయుల శ్రమకు నిదర్శనంగా చెప్పొచ్చు. 2018లో డి.రతిక, 2019లో బి.లిఖిత, 2020లో నిఖిల సాహు, ఆర్.ప్రణీత్, 2022లో ఎన్.జోషిక్, 2023లో జె.ధీరజ్, 2024లో ఎన్.రామ్‌రన్వీర్, మహితారెడ్డి, కౌశిక్ష నవోదయకు ఎంపికయ్యారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్‌లో పాఠశాలకు చెందిన నల్లన జోషిక్, నర్తు రామ్ రన్వీర్లు పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు. ప్రస్తుతం పాఠశాలలో తెలుగు మీడియంకు ఆరుగురు ఉపాధ్యాయులు, ఒరియా మాధ్యమానికి ఇద్దరుతో పాటు ఎల్‌ఎస్‌ఎల్ హెచ్‌ఎం విధులు నిర్వహిస్తున్నారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ఉత్తమ బోధనతో ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్న కంచిలి ప్రాథమిక పాఠశాల మరింత అభివృద్ధి సాధించాలని, అందుకు శ్రమిస్తున్న ఉపాధ్యాయులను గ్రామస్తులు అభినందిస్తున్నారు. అలాగే పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా సిద్ధం చేస్తున్నారు నల్లన రవి మాస్టారు. తన పిల్లలను సైతం ఇక్కడే చదివిస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నారు. సెలవు రోజుల్లో సైతం పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు బోధనపై ఆసక్తిని పెంచడంలో ఆయనతోపాటు సీనియర్ ఉపాధ్యాయులు ఎంతో తోడ్పాటును అందిస్తుండడం అభినందనీయం.



కంచిలి ప్రాథమిక పాఠశాల (ఇన్‌సెట్‌లో కామరాజు, ప్రధానోపాధ్యాయులు)



బట్టీ విధానానికి స్వస్తి

పుస్తకంలో ఉన్నది ఉన్నట్లుగా బోధించడం ఒక పద్ధతి. ఆ పాఠశాలలో ఉన్న పాత్రలను తర్వాత గదిలో ఆవిష్కరించి అందులో విద్యార్థులు భాగస్వామి చేయడం ద్వారా బోధించడం మరో పద్ధతి. వినడం కన్నా చేయడం ద్వారా మనం ఎక్కువగా గుర్తు పెట్టుకోవచ్చు అన్నది. ఈ రెండు తర్వాత ప్రేరణ అలాంటి పద్ధతిలో పిల్లలకు విలక్షణ శైలిలో విద్యాబోధన చేస్తున్నారు మండలం అద్దోనంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అరుణకుమారి. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

- **విలక్షణ శైలిలో విద్యాబోధన**
- **విద్యార్థుల్లో సృజనాత్మకత**

ప్రజాశక్తి- జి.సిగడాం

కుర్మాన అరుణకుమారి చెప్పే ప్రతి పాఠమూ బొమ్మలు రూపంలోనే ప్రత్యక్షమవుతుంది. బట్టీవిధానంలో విద్యార్థులు మనోఫలకంలో చదివింది పెద్దగా గుర్తుండదని అదే పాఠాలు, నృత్యాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సహకారంతో అభినయం, నాటకీకరణ, వర్కింగ్ మోడల్స్ ద్వారా చేస్తే హృదయంలో ఆకట్టుకుంటుందని ఆచరణలో నిరూపించారు. పనికిరాని వస్తువులతో చక్కటి బోధనోపకరణాలు తయారు చేయడంతో పాటుగా వాటికి సృజనాత్మకత జోడిస్తే కొత్త ఆలోచనలు సరికొత్త ఆవిష్కరణ వెలుగులోకి వస్తాయని ఆమె రుజువు చేశారు. ప్రపంచం, సమాజం, కుటుంబం, ప్రకృతి జీవనం, జీవన వైవిధ్యం, జిల్లా ఏ అంశాన్నీ వాటి గురించి తెలియజేసే సజీవ చిత్రం ఆచరణాత్మకంగా పాఠాలు చెబుతారు. వర్ణమాల మొదలు ఆంగ్ల వ్యాకరణం, గణిత ప్రక్రియ, మానవ శరీరం భాగాలు, పర్యావరణం, రాజధానుల గురించి అంటే అనేక అంశాలలో ఆమె బోధనోపకరణాలు రూపొందించారు. వాటి ద్వారా విద్యార్థులు నైపుణ్య అభివృద్ధి సాధించేలా కృషి చేస్తున్నారు.





నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



తయారు చేసిన బొమ్మలతో బోధిస్తున్న హెచ్ఎం అరుణకుమారి

అన్నయ్యను ఆదర్శంగా తీసుకుని...

నిర్మల, జాన్ దంపతులకి 1981 రాజాం పట్టణంలో అరుణకుమారి జన్మించారు. అరుణ కుమారి తండ్రి వంబరవల్లి డైట్ కళాశాలలో అటెండర్‌గా పనిచేస్తూ పిల్లలను చదివించి తమ కుమారుడు, కుమార్తెనిద్దరినీ ఉపాధ్యాయ వత్తిలోనికి చేర్పించారు. అన్నయ్యను ఆదర్శంగా తీసుకొని అరుణకుమారి 2004లో ఉపాధ్యాయ వృత్తిలో చేరి మొదటిగా రాజాంలో మూడు నెలలు, పొందూరు మండలం తండ్యంలో ఆరేళ్లు, తరువాత జి.సిగడాం మండలం డిపిఇపిలో కొన్నాళ్లు పనిచేశారు. ఇప్పుడు మండలంలో అద్దోనంపేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె విధుల్లో చేరినప్పటి నుంచి పిల్లలకు కృత్యాధార బోధనా పద్ధతిని మాత్రమే ఆచరించేవారు.

ఉపాధ్యాయ వృత్తిలో విజయాలు

అరుణ్ కుమార్ 2021లో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోనే గ్రామీణ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా నిలిచి మనం - మన ఊరు బడి అనే అవార్డును గ్రహించారు. సావిత్రిబాపూలే ఎక్సలెన్స్ అవార్డును 2022 కైవసం చేసుకున్నారు. అలాగే కిందటి ఏడాది ఎపిజె అబ్దుల్ కలాం అవార్డును గుంటూరులో పొందారు. ఇండియన్ గ్లోరీ అవార్డునీ 2022 పొందారు. అలాగే అరుణకుమారి ఎన్నో విజయాలు ఉపాధ్యాయ వృత్తి లో సాధించారు. అలాగే ఆమె టిఎల్ఎం తయారీలో ఎక్కువగా చేస్తున్నందు వల్ల మ్యాజిక్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ హానరరీ డాక్టరేట్ ఢిల్లీలో ఇవ్వడం జరిగింది. రాష్ట్రస్థాయి ఎస్ఆర్‌జి ట్రైనీగా ఎన్నోసార్లు పాల్గొన్నారు. ఇలా చెప్పుకుంటే పోతే మండల, జిల్లాస్థాయిలోనూ ఎన్నో అవార్డులను తన సొంతం చేసుకున్నారు.



మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసిన విద్యార్థులు

బొమ్మల వల్ల పిల్లల్లో ఆసక్తి



విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడానికి విద్యార్థుల చేత చిత్రలేఖనం, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు చేయిస్తున్నాం. సీతా కోకచిలుక ఆకారంలో లైబ్రరీ పుస్తకాలను ఏర్పాటు చేశాం. ఆర్ట్ ఎగ్జిబిషన్, పుస్తక ప్రదర్శన నిర్వహించాం. టిఎల్ఎం కార్నర్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఆకర్షణీయమైన బోధనోపకరణాలు ఏర్పాటు చేశాం. నో కాస్ట్ బోధనోపకరణాలు తయారు చేయడం నా ప్రత్యేకత. ఎస్‌సిఆర్‌టి ఆధ్వర్యాన ఆన్‌లైన్ వీడియో క్లాసులు పొందుపరుస్తున్నాను.

- కుర్మాన అరుణకుమారి,
ప్రధానోపాధ్యాయులు, అద్దోనంపేట

అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తి



ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వృత్తికే అంకితమైన వారిని గౌరవించడం మంచి సంప్రదాయం. ప్రస్తుతం ఆ పరిస్థితి కొరవడింది. ప్రస్తుతం తరగతికే అంకితమై వృత్తిని కొనసాగిస్తున్న వారు అనేక మంది ఉపాధ్యాయులు ఉన్నారు. అటువంటివి గుర్తించడంలో సామాజిక కోణంలో కాకుండా, రాజకీయ కోణంలో చూడటం సరైన విధానం కాదు. బోధనేతర కార్యక్రమాల్లో పాల్గొనే వారిని ప్రస్తుతం గుర్తిస్తున్నారు. దీంతో అర్హులు మరుగున పడుతున్నారు. అవార్డులను అధికారులు గుర్తించి ఇస్తే సముచితంగా ఉంటుంది. ఉపాధ్యాయులపై సమాజంలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయులను రాజకీయ కోణంలో కాకుండా సామాజిక కోణంలో చూడటం అవసరం. రాష్ట్రంలో అమలు చేస్తున్న నూతన విద్యావిధానంలో ప్రధానో పాధ్యాయుల పాత్ర కీలకం. అందువలన ఉపాధ్యాయ నియామకాలు పూర్తిస్థాయిలో జరగాలి. మరోవైపు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలోను ప్రభుత్వాలు చొరవ చూపాలి.

- ఎస్.వి.రమణ,
జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్‌టియు

సమస్యలు పరిష్కరించాలి



శ్రీకాకుళం అర్బన్ : బోధనాసక్తి తగ్గించి తరగతి గదులకు ఉపాధ్యాయులను దూరం చేయాలన్న ఆలోచన మారాలి. నూతన విద్యా విధానంతో జరిగే నష్టం ఓవైపు, ఉపాధ్యాయులపై అనుసరిస్తున్న వైఖరి మరో వైపు నష్ట దాయకంగామారాయి. దీనికి తోడు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక ఆర్థిక సంబంధమైన అంశాలను గత ప్రభుత్వం గండికొట్టింది. ఈ వ్యవస్థను గాడిలో పెడతామని చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం పాత సమస్యల పరిష్కారంపై ఇంకా చొరవ చూపడం లేదు. మరో వైపు 12వ పిఆర్‌సిపై అధ్యయన కమిటీ నియమించి అమలు చేయాలి. డిఎలను తక్షణమే విడుదల చేయాలి

- బల్లెడ రవి, జిల్లా అధ్యక్షులు, ఎపిటిఎఫ్ 1938

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్‌మోహన్



శ్రీకాకుళం అర్బన్ : సమాజ దిశను మార్చ గల శక్తి ఉపాధ్యాయునిపై ఉంటుంది. ప్రజలను చైతన్య వంతులుగా మార్చడంతో పాటు విద్యాబోధన ద్వారా అనేక మంది మేథావులను తీర్చిదిద్ద గల వారు ఉపాధ్యాయులే. ప్రగతి వైపు అడుగుల వేస్తున్న నేటి సమాజంలో కొన్ని శక్తులు ఉపాధ్యాయ వర్గాన్ని, విద్యారంగాన్ని అప్రతిష్ట పాలు చేసి జుగుప్సాకరంగా వ్యవహరించడం అవమానకరం. ఈ పరిస్థితిలో మార్పు అత్యవసరం. సమాజంలో విద్యా రంగాన్ని ముందుకు వెళ్ల నీయకుండా చేయడంలో కొన్ని శక్తులు అడ్డుపడుతున్నాయి. ఇప్పుడు చదువుకుంటున్న వాళ్లంతా నిజమైన విద్యాభిలాష ఉన్న వారు కాదు. కేవలం అక్షరాస్యులం మాత్రమే. చదువు జీవితానికి, సమాజానికి ఉపయోగ పడాలంటే శాస్త్రీయ దృక్పథం కలిగిన చదువు అవసరం. మూఢ విశ్వాసాలతో అశాస్త్రీయమైన చదవుల వలన ప్రజలు ఛాందసవాదులుగా మారే ప్రమాదం ఉంది. గురుపూజోత్సవం అంటే గురువులను పూజించడమే కాదు. వారిపై భక్తిభావం పెంచుకోవడం ద్వారా వారి వద్ద నుంచి విజ్ఞానాన్ని పొందడానికి దోహదపడుతుంది.

ఒపిఎస్‌ను అమలు చేయాలి



శ్రీకాకుళం అర్బన్: గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నోచుకోలేదు. దీనికి తోడు ఉపాధ్యాయులపై విషం చిమ్మే ప్రక్రియ మొదలుపెట్టారు. సమస్యలను పరిష్కరించకుండా ఏళ్ల తరబడి దాటవేత ధోరణి అవలంభించారు. అదే ఒరవడిని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించకుండా సమస్యల పరిస్కారంతో పాటు విద్యారంగ పటిష్టతకు చర్యలు చేపట్టాలి. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని గత కొన్నేళ్లుగా ఉద్యమిస్తున్నా పరిష్కారం చూపడం లేదు. 11 పిఆర్‌సి లోపాలను సరిదిద్ది 12వ పిఆర్‌సికి కొత్త కమిటీని నియమించాలి. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి. ప్రపంచ బ్యాంకు అప్పు కోసం వారు విధించే షరతులకు లోబడి విద్యా వ్యవస్థను నాశనం చేయడాన్ని ఖండిస్తున్నాం.


- పి.కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎపిటిఎఫ్

గణితంతో గారడీ

ఆకట్టుకుంటున్న ఉపాధ్యాయుడు తిరుపతిరావు

ప్రజాశక్తి- కవిటి

సాధారణంగా గణితం అంటేనే విద్యార్థులకు ఎక్కడలేని భయం ఆవహిస్తుంది. అమ్మో... లెక్కలా మావల్ల కాదంటూ చేతులెత్తేసే వాళ్లే ఎక్కువ. కానీ, కంచిలి మండలం బూరగాంకు చెందిన ఉపాధ్యాయుడు, గణిత అవధాని మడ్డు తిరుపతిరావు గణితంతో గారడీలు చేస్తూ... అబ్బుర పరుస్తున్నారు. సులువుగా గణితం నేర్పడమే కాకుండా గణితంపై విద్యార్థుల్లో ఉన్న అపోహలు తొలగిస్తూ... జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు, గణిత అవధానం చేస్తూ ఔరా... అనిపిస్తున్నారు. అలుపెరుగని బాటసారిలా నిరంతరం గణితంలో సృజనాత్మకతమైన, వినూత్న ప్రక్రియలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి, అపోహలు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా 2024 కేలెండర్‌ను అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో రెండు విధాలుగా తయారుచేసి అందరి మన్ననలు అందుకుంటున్నారు.





తిరుపతిరావు రూపొందించిన గణిత కేలండర్ (ఇన్‌సెట్‌లో తిరుపతిరావు)

మొదటి విధానం

పోస్టుకార్డు పైన 12 అడ్డగడులు, 7 నిలువ గడులతో రూపొందించిన ఈ కేలెండర్‌లో మొదటి 7 గడుల్లో 12 నెలల పేర్లు, వాటి కింద వారముల పేర్లు వరుసగా రాస్తూ... మిగతా 5 గడుల్లో 1 నుంచి 31వరకు తేదీలను రాశారు. అయితే అందులో వారం పేరు ఎలా తెలుసుకోవడమంటే.. ఉదాహరణకు తే15.01.2024దీ ఏ వారం అవుతుంది?


వివరణ : మనకు కావలసిన జనవరి నెలలో దిగువగా 15వ తేదికి అడ్డంగా ఎడమ వైపు చూస్తే సోమ అని ఉంది. (అడ్డంగా, నిలువగా రెండు ఖండించిన దగ్గర) అంటే తే15.01.2024దీ సోమవారం అవుతుంది. ఈ సంవత్సరం మనకు సంక్రాంతి పండుగ సోమవారం అయ్యింది.


రెండో విధానం

పోస్టుకార్డు పైన చక్రం బొమ్మ గీసి, అందులో 12 నెలల పేర్లు, వాటి ఎదురుగా కోడ్స్, మరో పటంలో వారాల పేర్లు, వాటి కోడ్స్ రాయడం జరిగింది. అయితే ఇందులో వారం పేరు తెలుసుకోవడం ఎలా? ఉదాహరణకు తే 26.01.2024దీ ఏ వారం అవుతుంది? వివరణ... చక్రం పటంలో జనవరి నెల కోడ్ 1, 26కు కలుపగా, 27 వస్తుంది. ఈ 27ను 7 చే భాగించిగా శేషం 6 వస్తుంది. ఈ శేషం 6ను వారముల పట్టికలో చూస్తే 6కు ఎదురుగా శుక్ర అని ఉంది. అంటే తే 26.01.2024దీ శుక్రవారం అవుతుంది. మనకు ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవం శుక్రవారం అయ్యింది. గమనిక నెల కోడ్ తేదికి కలుపగా 7 కంటే తక్కువ వస్తే, భాగించకుండా డైరెక్ట్‌గా వారముల పట్టికలో చూస్తే సరిపోతుంది.


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జి. రమేష్ UTF జిల్లా కార్యదర్శి
జి. కోదండరావు UTF రాష్ట్ర కౌన్సిలర్
కె. మాధవరావు అకాడమిక్ సెల్ కో-కన్వీనర్
కె. తేజేశ్వరరావు UTF మందస మండల శాఖ గౌరవాధ్యక్షులు
బి. జగదీష్ అధ్యక్షులు
దాసరి ఈశ్వరరావు ప్రధాన కార్యదర్శి
ప్రియాంక మహారాణా సహాధ్యక్షులు
జి. గోపాలకృష్ణ సహాధ్యక్షులు
ఎస్. సోమనాథ్ కోశాధికారి
పి. మల్లికార్జునరావు IT సెల్ కన్వీనర్
డి. మాధవరావు సి.పి.ఎస్ కన్వీనర్
పి. ఈశ్వరరావు ఆడిట్ కమిటీ కన్వీనర్



ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సమాజ దిక్సూచీలుగా భావి, భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
మజ్జి మదన్ మోహన్
APTF జిల్లా అధ్యక్షులు, ఫ్యాప్టో చైర్మన్
APTF
జిల్లా శాఖ,
శ్రీకాకుళం జిల్లా.


ఉపాధ్యాయ మిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ హై స్కూల్
వంజంగి,
ఆమదాలవలస మండలం.


ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఇ. సిద్దేశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు,
ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది
ఎం.పి.యు.పి స్కూల్,
బ్రాహ్మణ తర్లా, పలాస మండలం.



ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రోణంకి. అనంత రావు
M.Sc, B.Ed,
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు
ZPH School మామిడిపల్లి,
సోంపేట మండలం.


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జి. రాంబాబు
Hed Master, ZPH School
ఈదులవలస
ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు
మరియు సిబ్బంది, పోలాకి మండలం,
సెల్: 9440561936


ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
బొడ్డేపల్లి జనార్ధనరావు
విశ్రాంత సాంఘిక శాస్త్రం
ఉపాధ్యాయులు,
కనుగులవలస, ఆమదాలవలస మండలం


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
తమ్మినాన రామన్నాయుడు
మండల APTF అధ్యక్షులు
పలాస మండలం
కంచరాన ప్రసాదరావు
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదంచల,
పలాస మండలం
కిషోర్ కుమార్ పాత్రో
PRTU మండల ప్రధాన కార్యదర్శి,
ఎం.పి.యు.పి స్కూల్,
బ్రాహ్మణ తర్లా, పలాస మండలం



ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల,
ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్-కంచిలి
LKG TO 7TH CLASS
(ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ)
కరస్పాండెంట్: ఆదినారాయణ
ప్రిన్సిపాల్: ఉమా



ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రధానోపాధ్యాయులు
మరియు
ఉపాధ్యాయ సిబ్బంది
ఎన్.టి.ఆర్
మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్,
7రోడ్ జం॥, శ్రీకాకుళం.


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సమాజ శ్రేయస్సే ధ్యేయంగా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే నిర్మాణాత్మక అగ్రగణులైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు
కె. హరిబాబు, హెచ్.ఎం
ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రుల కమిటీ
ZPH స్కూల్, గోవిందపురం, వజ్రపుకొత్తూరు మండలం.


బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే టెక్కలి మండలం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
దల్లి తులసీరావు రెడ్డి
ఎం.ఇ.ఓ-1
దాసుపురం చిన్నారావు
ఎం.ఇ.ఓ-2
మరియు మండల రిసోర్సు సిబ్బంది-టెక్కలి


ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాల
ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పి. కిషోర్ హెచ్.ఎం.
పి. రమేష్ స్కూల్ అసిస్టెంట్, సోషల్
ఆర్. లక్ష్మణరావు స్కూల్ అసిస్టెంట్, హిందీ
శ్రీమతి వై. కృష్ణ స్కూల్ అసిస్టెంట్, బయాలజీ
టి. మహేంద్రనాథ స్కూల్ అసిస్టెంట్, గణితం
జి. ప్రతాప్ కుమార్ ఎస్. జి.టి
సంతోషిణి పండా ఎస్. జి.టి
మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల
ఉద్దానం రామకృష్ణాపురం-వజ్రపుకొత్తూరు మండలం.


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎం.వి. కామేశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది
ZPH Scool, దేవునల్తాడ, వజ్రపుకొత్తూరు మండలం.


ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పైల సంజయ్ కుమార్
స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)
ZPH స్కూల్, బాతుపురం,
వజ్రపుకొత్తూరు మండలం.


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జ్ఞానమనే జ్యోతిని విద్యార్థుల్లో ప్రజ్వలించి అజ్ఞాన తిమిరాంధకారాలను పారద్రోలి.. భావి భారత పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
డా॥ జె. వెంకట లక్ష్మి
ప్రిన్సిపాల్
గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్
పలాస